http://www.agnidharanews.com

# అగ్నిధార

బుధవారం 6 ఆగస్టు 2025

నిజాల నిప్పు కణిక

ఎడిటర్: చేగొండ రవి కుమార్ యాదవ్

పేజీలు : 5 వెల : 5/-

Published from Peddapalli Ciculated by Hyderabad, , , Sangareddy, jagityala, Rangareddy, Khammam,Medchal Medak Siddipet, Nalgonda, , warangal, Nizamabad

## విలేకరులు కావలెను

ప్రజా గళాన్ని బలంగా వినిపిస్తూ.. అవినీతిపై సమరాన్ని సాగిస్తున్న అగ్నిధార తెలుగు దినపత్రికలో పనిచేయుటకు అనుభవం, ఆసక్తి గల వారికి అవకాశం కలదు. అన్ని జిల్లాలు, డివిజన్లు, మున్సిపల్ మరియు మండల కేంద్రాల్లో విలేకరులు కావలెను.

ఆసక్తి కలిగినవారు సంప్రదించగలరు

సెల్ : 80088 17828



## పేపర్ బ్యాలెట్ విధానంలోనే ఎన్నికలు నిర్వహించాలి

- త్వరలో జరగబోయే బీహార్ అసెంబ్లీ ఎన్నికలతో పాటు తర్వాత వచ్చే సాధారణ ఎన్నికల్లోనూ పేపర్ బ్యాలెట్ విధానంలోనే ఎన్నికలు నిర్వహించాలని కేంద్ర ఎన్నికల సంఘానికి విజ్ఞప్తి చేశాం
- ఆ పార్టీని శిక్షించాల్సిన బాధ్యత కూడా ఈసీ మీద ఉంది..
- ఈవీఎంలపై దేశ ప్రజల్లో అనేక అనుమానాలు ఉన్నాయి
- బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

## ఉక్రెయిన్‌పై దాడి.. రష్యాకు మద్దతుగా పాక్, చైనా సైనికులు

- ఉక్రెయిన్‌పై యుద్ధంలో రష్యా తరపున చైనా, పాకిస్తాన్ దళాలు పాల్గొంటున్నాయి
- ఉక్రెయిన్‌పై యుద్ధంతో రష్యాకు పలు దేశాలు సహకరిస్తున్నాయి
- ఆయా దేశాల నుంచి సైనికులు వస్తున్నారు.

# 60 కోట్ల పెన్షన్ రికవరీ

- చనిపోయిన వారి పింఛన్ల రికవరీ
- గత ఏడాది కాలంలో 28 వేల మందికి రూ.60 కోట్ల మేర చెల్లింపులు
- రికవరీకి ప్రభుత్వం ఆదేశాలు
- ఈ మేరకు సంబంధిత అధికారులకు గ్రామీణాభివృద్ధి శాఖ నుంచి ఆదేశాలు జారీ
- వృద్ధులు, ఇత రకేటగిరీల వారికిచ్చే రూ.2,016 మొదలు.. దివ్యాంగులకు ఇచ్చే రూ.4,016 వరకు చనిపో యిన లబ్ధిదారుల బ్యాంక్ ఖాతాల్లో ఏడాది పాటు పింఛన్ మొత్తం జమ
- మరణించిన వారి బ్యాంక్ డెబి ట్ కార్డులను వారి కుటుంబీకులు ఉపయోగించి ఏటీఎంల నుంచి డబ్బు తీసుకున్నట్టుగా కూడా తేలింది



హైదరాబాద్

తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్రంలో సుమారు 28 వేల మందికి సంబంధించిన 60 కోట్ల రూపాయల పింఛను మొత్తాన్ని తిరిగి రాబట్టేందుకు అధికారులు సిద్ధమయ్యారు. అలానే ఈ 28 వేల మంది పేర్లను పింఛన్ల జాబితా నుంచి తొలగిస్తూ నిర్ణయం తీసుకున్నారు. మరి ఎందుకు ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది.. ఎవరి పింఛన్లు రికవరీ చేస్తున్నారు.. ఈ వ్యవహారం వెనుక ఉన్న అసలు కథేంటో తెలుసుకోవాలంటే తెలియాలంటే ఇది చదవాల్సిందే.తెలంగాణ ప్రభుత్వం సంచలన నిర్ణయం తీసుకుంది. వారందరికీ అందజేసిన పింఛన్లను రికవరీ చేసేందుకు ఆదేశాలు జారీ చేసింది. ఈక్రమంలో సుమారు 28 వేల మంది నుంచి.. - మిగతా3లో



## భారత్‌కు మరోసారి ట్రంప్ బెదిరింపులు

- మరో 24 గంటల్లో భారత్‌పై మరిన్ని టారిఫ్‌లు విధిస్తాం
- మరోసారి భారతదేశంపై కఠినమైన టారిఫ్‌లు (ఆంక్షలు) విధించబోతున్నట్లు హెచ్చరిక
- 'ఇండియా రష్యా చమురును కొనుగోలు చేస్తోంది.. దానిని లాభాల కోసం అమ్ముతోంది.
- ట్రూత్ సోషల్ వేదికగా ట్వీట్

2



## రాహుల్ వ్యాఖ్యలు సరైనవే

- ఇండియా కూటమి పార్టీల నేతలు!
- రాహుల్ గాంధీని సుప్రీంకోర్టు మందలించిన సంగతి తెలిసిందే.
- జాతీయ అంశాలను ప్రశ్నించే బాధ్యత రాజకీయ పార్టీలకు ఉంటుందని
- రాజకీయ పార్టీల ప్రజాస్వామ్య హక్కులకు విరుద్ధంగా న్యాయస్థానం అసాధారణమైన వ్యాఖ్యలు చేసింది.
- రాహుల్ గాంధీ భారత భద్రతా దళాలను ఎంతో గౌరవిస్తారు



## ఆ సుంకాలపై చర్చలకు అమెరికా అంగీకరించలేదు

- ఉక్కు, సంబంధిత ఉత్పత్తులపై అమెరికా సుంకాలు విధించిన విషయం తెలిసిందే.
- దిగుమతి సుంకాల విషయంలో డబ్ల్యూటీవో అగ్రిమెంట్స్ ఆన్ సేఫ్‌గార్డ్స్ నిబంధనలను అమెరికా పాటించనందున.. భారత్ సైతం అదే స్థాయిలో చర్యలు తీసుకునే హక్కు కలిగి ఉంది
- స్టీల్, అల్యూమినియంపై అమెరికా సుంకాల విధింపును రక్షణాత్మక చర్యలుగా భారత్ భావిస్తోంది.
- కేంద్రమంత్రి జితిన్ ప్రసాద

## ఇందిరమ్మ ప్రభుత్వం అంటేనే పేదల ప్రభుత్వం



- పార్టీలకతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇల్లు ఇస్తున్నాం
- ఇప్పటివరకు రాష్ట్రంలో 5 లక్షల కొత్త రేషన్ కార్డులు పంపిణీ చేశాం
- రాబోయే ఏ ఎన్నికల్లో అయినా ఇందిరమ్మ ప్రభుత్వానికి అండగా ఉండాలి
- గత ప్రభుత్వం ఎంత అవినీతికి పాల్పడిందో 'కాళేశ్వరం' నివేదిక ద్వారా తెలిసింది: మంత్రి పొంగులేటి

ఖమ్మం

కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా గత ప్రభుత్వం ఎంత అవినీతికి పాల్పడిందో జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ నివేదిక ద్వారా తెలిసిందని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. ఇటీవల కాళేశ్వరం కమిషన్ తమ నివేదికను ప్రభుత్వానికి సమర్పించిన నేపథ్యంలో మంత్రి స్పందించారు. మంగళవారం ఖమ్మం జిల్లా తిరుమలాయపాలెం మండలంలో మంత్రి పర్యటించారు. పలు అభివృద్ధి పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. లబ్ధిదారులకు నూతన రేషన్ కార్డులు, కల్యాణలక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పొంగులేటి మాట్లాడుతూ.. ఇందిరమ్మ ప్రభుత్వం అంటేనే పేదల ప్రభుత్వమన్నారు. పార్టీలకతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇల్లు ఇస్తున్నామని తెలిపారు. ఇప్పటివరకు - మిగతా3లో



## తన సోదరుడికి మంత్రి పదవి ఇచ్చే స్టేజ్‌లో తాను లేను

- మంత్రి పదవులు విషయంలో హైకమాండ్, సీఎం నిర్ణయాలు తీసుకుంటారు
- రాజగోపాల్‌రెడ్డి వ్యాఖ్యలపై మంత్రి కోమటిరెడ్డి స్పందన
- రెండు నెలల్లో ఢిల్లీలో తెలంగాణ భవన్ నిర్మాణానికి టెండర్లు పిలుస్తాం
- కేసీఆర్ రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చారు.

## రాష్ట్రవ్యాప్తంగా బీజేపీ క్రమంగా విస్తరిస్తోంది

- బీఆర్ఎస్ నాయకుడు నల్ల మనోహర్ రెడ్డి ఆద్వర్యం లో 300 మంది బిజెపి లో చేరిక
- బీజేపీ ఉద్యమాల ఫలితాలతోనే పార్టీ అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ
- కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత ఇబ్బందులు ఎదుర్కొంటున్న విద్యార్థులు, నిరుద్యోగులు, మహిళలు, రైతులు
- ఇప్పుడు ప్రజలు బిజెపి ని అధికారంలోకి తీసుకురావడానికి సిద్ధంగా ఉన్నారు
- బిజెపి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు



హైదరాబాద్(పెద్దపల్లి)

పెద్దపల్లి జిల్లా విస్తృత స్థాయి కార్య కర్తల సమావేశంలో భాగంగా, బిజెపి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు సమక్షంలో, బీఆర్ఎస్ కు చెందిన నాయకుడు నల్ల మనోహర్ రెడ్డి గారు.. తన అనుచరులతో పాటు - మిగతా3లో

## ఉత్తరాఖండ్‌లో క్లౌడ్ బరస్ట్



- గ్రామంపై విరిగిపడిన కొండచరియలు..
- 60 మంది గల్లంతు
- మట్టిపెళ్లలు విరిగిపడి ధారాలి అనే గ్రామంలోని ఇళ్లు, హోటళ్లు, హోమ్‌స్టేలను తుడిచి పెట్టేశాయి.
- గ్రామం మొత్తాన్ని తుడిచిపెట్టాయి. ఇళ్లన్ని ధ్వంసమయ్యాయి.
- అప్రమత్తమైన రెస్క్యూ బృందాలు సహాయక చర్యలు ముమ్మరం
- ఖీర్‌ఘడ్‌లో నీటి స్థాయిలు భారీగా పెరుగుతున్నట్లు ఉత్తరకాశీ పోలీసులు వెల్లడి

## యూపీఐ రికార్డు...

- ఈ నెల 2న ఒకే రోజులో ఏకంగా 70 కోట్ల లావాదేవీల మైలురాయిని తొలిసారిగా అధిగమించి ఆల్ టైమ్ రికార్డు సృష్టించింది
- భారతదేశాన్ని రియల్ టైమ్ చెల్లింపుల రంగంలో ప్రపంచంలోనే అగ్రగామిగా నిలబెట్టింది



# ఉత్తరాఖండ్‌లో క్లౌడ్ బరస్ట్

**డెహ్రాడూన్ :** ఉత్తరాఖండ్‌లోని ఉత్తరకాశీ జిల్లాలోని ధరలీ గ్రామంలో జరిగిన భారీ క్లౌడ్ బరస్ట్ కారణంగా భారీ వరదలు వచ్చాయి. మట్టిపెళ్లలు విరిగిపడి ధారాలి అనే గ్రామంలోని ఇళ్లు, హోటళ్లు, హోమ్‌స్టేలను తుడిచి పెట్టేశాయి. ఈ ఘటన ఖీర్ గంగా నది క్యాచ్‌మెంట్ ప్రాంతంలో సంభవించింది, దీనివల్ల గ్రామంలో తీవ్ర విధ్వంసం జరిగింది. ఈ ఘటనకు సంబంధించిన భయానక వీడియోలను భారత సైన్యం విడుదల చేసింది. ఆగస్టు 5 మంగళవారం మధ్యాహ్నం 1:45 గంటల సమయంలో ఉత్తరకాశీ జిల్లాలోని హర్సిల్ సమీపంలోని ధరలీ గ్రామంలో, ఖీర్ గంగా నది క్యాచ్‌మెంట్ ప్రాంతంలో ఈ క్లౌడ్ బరస్ట్ సంభవించింది. ధరలీ గ్రామం గంగోత్రీకి సమీపంలోని ఒక ముఖ్యమైన స్టాప్‌ఓవర్ గ్రామం, ఇక్కడ అనేక హోటళ్లు, రెస్టారెంట్లు మరియు హోమ్‌స్టేలు ఉన్నాయి. ఈ ఘటన వల్ల భారీ వరదలు , మట్టిపెళ్లలు విరిగిపడటం వల్ల గ్రామంలోని ఇళ్లు, దుకాణాలు , రోడ్లు పూర్తిగా నాశనమయ్యాయి. 20-25 హోటళ్లు మరియు హోమ్‌స్టేలు వరదల్లో కొట్టుకుపోయాయని చెబుతున్నారు. అందులో పర్యాటకులు ఎంత మంది ఉన్నారు అన్నదానిపై ఇంకా సమాచారం లేదు. వంద మంది వరకూ ఉండవచ్చని అంటున్నారు. గ్రామంలోని అనేక ఇళ్లు, దుకాణాలు, మౌలిక వసతులు పూర్తిగా ధ్వంసమయ్యాయి. భారత సైన్యం సూర్య కమాండ్ స్థానికులు రికార్డ్ చేసిన వీడియోలు ఒళ్లు గగుర్పొడిచేలా ఉన్నాయి. భారత సైన్యం ఐబెక్స్ బ్రిగేడ్, హర్సిల్‌లోని సైనిక శిబిరం నుంచి వెంటనే బయలుదేరి, ధరలీ గ్రామంలో రెస్క్యూ ఆపరేషన్స్ ప్రారంభించింది. ఇండో-టిబెటన్ బోర్డర్ పోలీస్ నుంచి 16 మంది సభ్యుల బృందం , 12వ బెటాలియన్ నుంచి మరో బృందం రెస్క్యూ కార్యకలాపాల కోసం ఘటనా స్థలానికి చేరుకున్నాయి. ఇప్పటి వరకు 60 మందికిపైగా గల్లంతు అయ్యారని.. పేర్కొంటున్నారు. వీరిలో ఎంతమంది ప్రాణాలు కోల్పోయారో తెలియలేదు. ఉత్తరకాశీలోని హర్సిల్ ప్రాంతంలోని ఖీర్ గఢ్ నీటి మట్టం పెరగడం వల్ల, ధరాలిలో అపారనష్టం వాటిల్లిందని.. దీంతో పోలీసులు, ఎస్‌డిఆర్‌ఎఫ్, సైన్యం, ఇతర విపత్తు ప్రతిస్పందన బృందాలు సంఘటన స్థలంలో సహాయ కార్యకలాపాలలో నిమగ్నమయ్యాయని.. ఉత్తరకాశి పోలీసులు తెలిపారు. ఉత్తరకాశిలో క్లౌడ్ బరస్ట్ సంఘటనపై ఉత్తరాఖండ్ ముఖ్యమంత్రి పుష్కర్ సింగ్ ధామి ఆందోళన వ్యక్తంచేశారు. "ఉత్తరకాశిలోని ధరాలిలో క్లౌడ్ బస్ట్ సంఘటన గురించి నాకు సమాచారం అందింది? మేము ప్రజలను రక్షించడానికి కృషి చేస్తున్నాము. జిల్లా యంత్రాంగం అధికారులతో మాట్లాడాను." అని పుష్కర్ సింగ్ ధామి అని పేర్కొన్నారు. ఏపీలోని తిరుపతిలో ఉన్న ఆయన ఎప్పటికప్పుడు సమాచారం తెలుసుకుంటున్నట్లు వెల్లడించారు. "ధరాలి (ఉత్తరకాశి) ప్రాంతంలో మేఘావృతం కారణంగా భారీ నష్టం సంభవించిందనే వార్త చాలా విచార కరం.. బాధాకరం. రాఆఖీఈ, ఔఆఖీఈ, జిల్లా యంత్రాంగం, ఇతర సంబంధిత బృందాలు యుద్ధ ప్రాతిపదికన సహాయ చర్యలలో నిమగ్నమై ఉన్నాయి. ఈ విషయంలో, నేను సీనియర్ అధికారులతో నిరంతరం సంప్రదిస్తున్నాను.. పరిస్థితిని నిశితంగా పర్యవేక్షిస్తున్నాను. అందరి భద్రత కోసం నేను దేవుడిని ప్రార్థిస్తున్నాను" అని ఉత్తరాఖండ్ ముఖ్యమంత్రి పుష్కర్ సింగ్ ధామి అన్నారు. నేషనల్ డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్ నుంచి మూడు బృందాలు, యు రెండు అదనపు బృందాలు షాస్త్రధర్ ఎయిర్‌స్ట్రిప్ వద్ద సిద్ధంగా ఉన్నాయి. ఉత్తరాఖండ్ ముఖ్యమంత్రి పుష్కర్ సింగ్ ధామీ ఈ ఘటనను "అత్యంత బాధాకరం" అని స్పందించారు. రెస్క్యూ కార్యకలాపాలను యుద్ధ ప్రాతిపదికన నిర్వహిస్తున్నట్లు చీలో పోస్ట్ చేశారు. ఆయన సీనియర్ అధికారులతో నిరంతరం సంప్రదిస్తూ పరిస్థితిని సమీక్షిస్తున్నారు. కేంద్ర హోం మంత్రి అమిత్ షా, సీఎం ధామీతో ఫోన్‌లో మాట్లాడారు. భారత వాతావరణ శాఖ ప్రకారం, ఉత్తరాఖండ్‌లో ఆగస్టు 10 వరకు భారీ వర్షాలు కొనసాగుతాయని, ముఖ్యంగా కొండ ప్రాంతాల్లో తీవ్ర వర్షాలు కురిసే అవకాశం ఉందని హెచ్చరించింది




# కన్నీరు మున్నీరుగా విలపిస్తున్న మహిళా సైనికురాలు

**చెన్నై:** ఓ మహిళా సైనికురాలు కన్నీరుమున్నీరలయ్యేలా విలపిస్తున్న ఓ వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. 'తాను దేశ రక్షణ కోసం విధులు నిర్వహిస్తుండగా.. తన ఇంట్లో దొంగతనం జరిగిందని వాపోయారు. అగంతకులు తన పెళ్లికోసం కొనుగోలు చేసిన బంగారంతో పాటు ఇతర ఖరీదైన వస్తువులు దోచుకెళ్లారని, పోలీసులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని వాపోతున్నారు. తమిళనాడులోని నారాయణపురం గ్రామానికి చెందిన కళావతి జమ్మూ కశ్మీర్‌లో సీఆర్పీఎఫ్ జవానుగా విధులు నిర్వహిస్తున్నారు. ఆమె జమ్మూకశ్మీర్‌లో విధులు నిర్వర్తిస్తుండగా.. జూన్ 24న నారాయణపురం తన గ్రామంలోని ఇంట్లో దొంగతనం జరిగింది. ఇదే విషయాన్ని కన్నీటి పర్యంతం అవుతూ ఓ వీడియో తీశారు. ఆ వీడియోలో వ్యవసాయం నిమిత్తం నాతల్లిదండ్రులు పొలానికి వెళ్లారు. ఆ సమయంలో అగంతకులు నా ఇంటి తాళం పగలగొట్టి, నా పెళ్లి కోసం దాచుకున్న ఆభరణాలన్నీ దొంగిలించారు. దొంగతనం జరిగిన రోజైన జూన్ 24న పోలీసులకు ఫిర్యాదు చేశారు.



కానీ జూన్ 25న ముఖ్యమంత్రి భద్రతా విధుల్లో ఉన్నారని ఎవరూ దర్యాప్తుకు రాలేదు. తర్వాత వేలిముద్రలు సేకరించి జూన్ 28న ఎఫ్ఐఆర్ నమోదు చేశారు'అని కళావతి వీడియోలో పేర్కొన్నారు. ఆ వీడియో వైరల్‌గా మారింది. సైనికురాలి వీడియోను తమిళనాడు బీజేపీ నేత అన్నామలై షేర్ చేస్తూ డీఎంకే ప్రభుత్వాన్ని తీవ్రంగా విమర్శించారు. దేశాన్ని కాపాడే సైనికురాలి పరిస్థితి ఇలా ఉంటే రాష్ట్ర ప్రజలకు ఏం న్యాయం చేస్తారని ప్రశ్నించారు. అయితే,ఆ వీడియోపై వెల్లూరు జిల్లా పోలీసులు స్పందించారు. జూన్ 24న కళావతి తండ్రి కుమారసామి తన ఇంట్లో జరిగిన దొంగతనం గురించి ఫిర్యాదు చేశారు. ఆయన ఫిర్యాదు ప్రకారం, కళావతి పెళ్లి కోసం పక్కన ఉంచిన 15 తులాల బంగారు ఆభరణాలు, రూ.50,000 నగదు, ఒక పట్టు చీర దొంగతనం జరిగింది. జూన్ 25న భారతీయ న్యాయ సంహిత చట్టంలోని వివిధ సెక్షన్ల కింద కేసు నమోదు చేసి, వేలిముద్రల నమూనాలు సీసీటీవీ ఫుటేజ్‌లను సేకరించామని పోలీసులు తెలిపారు. అనుమానితుల సెల్‌ఫోన్ కాల్ డేటా రికార్డులను తిరిగి పొందడానికి వారు టవర్ డంప్ టెక్నాలజీని కూడా ఉపయోగించారు. జూన్ 29న, ఫిర్యాదుదారుడు తన ప్రకటనను సవరించి దొంగిలించబడిన ఆభరణాల బరువు 22.5 తులాలని చెప్పినట్లు తెలిసింది. ఈ వివాదంలో నిజమెవరిదో తేలాలంటే, విచారణ పూర్తయ్యే వరకు వేచి చూడాల్సిందే.

# 'రాహుల్ వ్యాఖ్యలు సరైనవే..

**ఇంటర్నెట్ డెస్క్:** భారత్ జోడో యాత్ర సమయంలో దేశ సైన్యంపై అనుచిత వ్యాఖ్యల విషయంలో కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీని సుప్రీంకోర్టు నిన్న మందలించిన సంగతి తెలిసిందే. రాహుల్‌పై సుప్రీంకోర్టు చేసిన వ్యాఖ్యలు నిరాధారణమైనవని, రాహుల్ వ్యాఖ్యలు సరైనవేనంటూ ఇండియా కూటమిలోని పలు పార్టీలు అభిప్రాయపడ్డాయి. జాతీయ అంశాలను ప్రశ్నించే బాధ్యత రాజకీయ పార్టీలకు ఉంటుందని నొక్కి చెప్పాయి. ఈ అంశంపై ఇండియా కూటమిలోని పలు పార్టీలకు చెందిన సభాపక్ష నేతలు సమావేశమై చర్చించారు. "రాజకీయ పార్టీల ప్రజాస్వామ్య హక్కులకు విరుద్ధంగా న్యాయస్థానం అసాధారణమైన వ్యాఖ్యలు చేసింది. దీన్ని అన్ని పార్టీల నేతలూ అంగీకరించారు" అని కాంగ్రెస్ ఓ ప్రకటనలో తెలిపింది.



రాజకీయ పార్టీలకు.. మరీ ముఖ్యంగా ప్రతిపక్ష నేతలకు జాతీయ సమస్యలపై ప్రశ్నించే బాధ్యత ఉంటుందని ఆ పార్టీ పేర్కొంది. రాహుల్ గాంధీ భారత భద్రతా దళాలను ఎంతో గౌరవిస్తారని, ప్రతిపక్ష నాయకుడిగా ప్రభుత్వాన్ని ప్రశ్నించే హక్కు ఆయనకు ఉందని కాంగ్రెస్ ఎంపీ ప్రియాంక గాంధీ వాద్రా అన్నారు. పార్లమెంట్ హౌస్ కాంప్లెక్స్‌లో విలేకరులతో మాట్లాడుతూ.. "నిజమైన భారతీయుడు ఎవరు అనేది వారు నిర్ణయించలేరు. ప్రభుత్వాన్నికి ప్రశ్నలు సంధించడం ప్రతిపక్ష నేతగా రాహుల్ బాధ్యత" అని అన్నారు. రాహుల్ ఎప్పుడూ సైన్యానికి వ్యతిరేకంగా మాట్లాడరు, ఆర్మీని గౌరవిస్తారని ప్రియాంక గాంధీ తెలిపారు.

# ఉక్రెయిన్‌పై దాడి.. రష్యాకు మద్దతుగా పాక్, చైనా సైనికులు

**కీవ్:** రష్యా- ఉక్రెయిన్ దేశాల మధ్య యుద్ధం కొనసాగుతున్న వేళ ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ సంచలన ఆరోపణలు చేశారు. ఉక్రెయిన్‌పై యుద్ధంలో రష్యా తరఫున చైనా, పాకిస్తాన్ దళాలు పాల్గొంటున్నాయని వ్యాఖ్యానించారు. వీరందరిపై తమ సైన్యం పోరాటం చేస్తోందని జెలెన్‌స్కీ చెప్పుకొచ్చారు. దీంతో, ఆయన వ్యాఖ్యలు తీవ్ర దుమారం రేపుతున్నాయి. ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ తాజాగా ట్విట్టర్ వేదికగా పోస్టు పెట్టారు. ఈ సందర్భంగా జెలెన్‌స్కీ.. ఉక్రెయిన్‌పై యుద్ధంతో రష్యాకు పలు దేశాలు సహకరిస్తున్నాయి. ఆయా దేశాల నుంచి సైనికులు వస్తున్నారు. చైనా, తజికిస్థాన్, ఉజ్బెకిస్తాన్, పాకిస్తాన్‌తో సహా ఆఫ్రికన్ దేశాల నుంచి వస్తున్న కిరాయి సైనికులు యుద్ధంలో పాల్గొంటున్నట్లు మా దేశ దళాలు గుర్తించాయి. ఇందుకు ఉక్రెయిన్ సైన్యం నుంచి ప్రతిస్పందన గట్టిగా ఉంటుందని హెచ్చరిస్తున్నామన్నారు. ఇదే సమయంలో యుద్ధంలో పాల్గొని దేశానికి సేవ చేస్తున్న దళాలకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. అలాగే, వోవ్‌చాన్స్క్ ప్రాంతంలోని సైనిక దళాలతో భేటీ అయినట్లు జెలెన్‌స్కీ తెలిపారు. ఫ్రంట్‌లైన్‌లోని కమాండర్ల గురించి, ఆ ప్రాంతంలోని రక్షణ వ్యవస్థల గురించి వారితో మాట్లాడినట్లు తెలిపారు. డ్రోన్ సరఫరాలు పెంచడం, దళాల నియామకం, బ్రిగేడ్‌లకు ప్రత్యక్ష నిధులపై కూడా చర్చించినట్లు వెల్లడించారు. మరోవైపు.. అధ్యక్షుడు జెలెన్‌స్కీ ఆరోపణలను పాక్ ఖండించింది. ఆయన ఆరోపణలు నిరాధారమైనవి అం టూ పాక్ ఓ ప్రకటనలో వెల్లడించింది. జెలెన్‌స్కీ ఆరోపణలపై తగిన ఆధారాలు చూపించాలని డిమాండ్ చేసింది. ఈ క్రమంలో వీటిపై తగిన ఆధారాలు చూపించేందుకు ఉక్రెయిన్ అధికారులు ఎవరూ తమను సంప్రదించలేదని తెలిపింది. ఇక, ఉక్రెయిన్‌తో యుద్ధంలో రష్యా తరఫున చైనా పౌరులు పాల్గొంటున్నారని గతంలో జెలెన్‌స్కీ ఆరోపించిన సంగతి తెలిసిందే. అయితే, వీటిని బీజింగ్ అప్పుడే ఖండించింది. మరోవైపు.. ఉక్రెయిన్‌తో యుద్ధంలో రష్యాకు ఉత్తరకొరియా పూర్తి మద్దతు ప్రకటించింది. రష్యాకు ఆయుధాలను, సైనికులను పంపిస్తోంది.



## భారత్‌కు మరోసారి ట్రంప్ బెదిరింపులు



**వాషింగ్టన్:** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ భారత్‌పై మరోసారి బెదిరింపులకు దిగారు. మరో 24 గంటల్లో భారత్‌పై మరిన్ని టారిఫ్‌లు విధిస్తామని హెచ్చరించారు. భారత్‌తో వ్యాపారం చేయడం కష్టంగా ఉందని, అందుకే ఈ నిర్ణయం తీసుకుంటున్నట్లు తెలిపారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి భారతదేశంపై కఠినమైన టారిఫ్‌లు (ఆంక్షలు) విధించబోతున్నట్లు హెచ్చరించారు. కారణం?రష్యా నుంచి భారత్ భారీ ఎత్తున చమురును కొనుగోలు చేస్తుంది. ఆ చమురును ఓపెన్ మార్కెట్‌లో అమ్ముతుంది. లాభాలు అర్జిస్తోంది'అని ట్రంప్ ఆరోపించారు. ఈ మేరకు ట్రూత్ సోషల్ వేదికగా ట్వీట్ చేశారు. ఆ ట్వీట్‌లో 'ఇండియా రష్యా చమురును కొనుగోలు చేస్తోంది.. దానిని లాభాల కోసం అమ్ముతోంది. భారత్.. రష్యా నుంచి చేస్తున్న కొనుగోళ్లు, అమ్మకాలు ఉక్రెయిన్‌పై రష్యా యుద్ధాన్ని మరింత ప్రోత్సహిస్తోంది. అందుకే భారత్‌పై మరింత టారిఫ్‌ను విధిస్తాము' అని పేర్కొన్నారు. ఈ క్రమంలో గంటల వ్యవధిలో భారత్‌పై ట్రంప్ మరోసారి బెదిరింపులకు దిగారు. రష్యా నుంచి భారత్ చమురు కొనుగోళ్లను నిలిపివేయాలని లేదంటే 24 గంటల్లో మరోసారి భారత్‌పై ఇప్పటికే విధిస్తున్న టారిఫ్‌లను మరింత పెంచుతామని బెదిరింపులకు దిగారు.

## ఆ సుంకాలపై చర్చలకు అమెరికా అంగీకరించలేదు: కేంద్రం

**ఇంటర్నెట్ డెస్క్:** భారత్ అల్యూమినియం, ఉక్కు, సంబంధిత ఉత్పత్తులపై అమెరికా సుంకాలు విధించిన విషయం తెలిసిందే. దీనిపై ప్రపంచ వాణిజ్య సంస్థ ఒప్పందం కింద చర్చలకు రావాలంటూ భారత్ చేసిన అభ్యర్థనకు అమెరికా అంగీకరించలేదని కేంద్రమంత్రి జితిన్ ప్రసాద లోక్‌సభలో వెల్లడించారు. జాతీయ భద్రతను దృష్టిలో ఉంచుకుని వాటిని విధించినట్లు అగ్రరాజ్యం వాదించిందని లిఖితపూర్వక సమాధానంలో తెలిపారు. దిగుమతి సుంకాల విషయంలో డబ్ల్యూటీవో అగ్రిమెంట్స్ ఆన్ సేఫ్‌గార్డ్స్ నిబంధనలను అమెరికా పాటించనందున.. భారత్ సైతం అదే స్థాయిలో చర్యలు తీసుకునే హక్కు కలిగి ఉందని కేంద్ర మంత్రి పేర్కొన్నారు. స్టీల్, అల్యూమినియంపై అమెరికా సుంకాల విధింపును రక్షణాత్మక చర్యలుగా భారత్ భావిస్తోంది. డబ్ల్యూటీవో అగ్రిమెంట్స్ ఆన్ సేఫ్‌గార్డ్స్ కింద సంప్రదింపులకు లోబడి ఉండాల్సిన అంశంగా దీన్ని పరిగణిస్తోంది. అమెరికాతో ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందంపై కొనసాగుతున్న చర్చల్లో భారత్ చురుకుగా పాల్గొంటోందని మంత్రి మరో సమాధానంలో తెలిపారు. రైతులు, దేశీయ పరిశ్రమల ప్రయోజనాలను కాపాడటానికి అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. ఇదిలా ఉండగా.. ఇరుదేశాల మధ్య ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందంపై ఈ ఏడాది మార్చిలో చర్చలు ప్రారంభమయ్యాయి. ఇప్పటివరకు ఐదు రౌండ్ల చర్చలు జరిగాయి. తుర్కియే, అజర్‌బైజాన్‌లతో వాణిజ్య, పర్యాటక కార్యకలాపాలను నిలిపివేయడం, పరిమితం చేయడం దిశగా కేంద్రం ఎటువంటి నిర్ణయం తీసుకోలేదని తెలిపారు. అయితే, తుర్కియే నుంచి దిగుమతుల విలువ 2023-24లో 3.78 బిలియన్ డాలర్లుగా ఉండగా.. 2024-25 నాటికి 2.99 బిలియన్లకు తగ్గింది. 'ఆపరేషన్ సిందూర్' సమయంలో పాకిస్థాన్‌కు బహిరంగంగా మద్దతు ప్రకటించిన తుర్కియే, అజర్‌బైజాన్‌లపై భారత్‌లో తీవ్ర వ్యతిరేకత వ్యక్తమైన విషయం తెలిసిందే.



## యూపీఐ రికార్డు...

**ముంబై :** జిటల్ చెల్లింపుల వ్యవస్థ యూపీఐ (యూనిఫైడ్ పేమెంట్స్ ఇంటర్‌ఫేస్) చరిత్రలో సరికొత్త అధ్యాయాన్ని లిఖించింది. ఈ నెల 2న ఒకే రోజులో ఏకంగా 70 కోట్ల లావాదేవీల మైలురాయిని తొలిసారిగా అధిగమించి ఆల్ టైమ్ రికార్డు సృష్టించింది. ఈ పరిణామం భారతదేశాన్ని రియల్ టైమ్ చెల్లింపుల రంగంలో ప్రపంచంలోనే అగ్రగామిగా నిలబెట్టింది. గత కొన్ని నెలలుగా యూపీఐ వినియోగం శరవేగంగా పెరుగుతోంది. జూన్ నెలలో రోజుకు సగటున 62.8 కోట్ల లావాదేవీలు నమోదు కాగా, కేవలం కొన్ని వారాల్లోనే ఈ సంఖ్య 70 కోట్లు దాటడం విశేషం. కేవలం జులై నెలలోనే 1947 కోట్ల లావాదేవీలు జరగ్గా, వాటి మొత్తం విలువ రూ.25.1 లక్షల కోట్లుగా నమోదైంది. గతేడాదితో పోలిస్తే లావాదేవీల సంఖ్యలో 35 శాతం, విలువలో 22 శాతం వృద్ధి కనిపించింది. భవిష్యత్తులో రోజుకు 100 కోట్ల లావాదేవీలను చేరుకోవడమే లక్ష్యంగా నిర్దేశించుకున్నామని యూపీఐ నిర్వాహక సంస్థ నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎన్‌పీసీఐ) పేర్కొంది. సులభమైన వినియోగ విధానం, వ్యాపారుల నుంచి లభిస్తున్న ఆదరణే ఈ వృద్ధికి కారణమని ఎన్‌పీసీఐ తెలిపింది. ప్రస్తుతం దేశవ్యాప్తంగా 49.1 కోట్ల మంది వినియోగదారులు, 6.5 కోట్ల మంది వ్యాపారులు యూపీఐని వాడుతున్నారు. యూపీఐ ఒకవైపు రికార్డులతో దూసుకెళుతున్నప్పటికీ, మరోవైపు దాని ఉచిత సేవల భవిష్యత్తుపై చర్చ మొదలైంది. దేశంలోని ప్రముఖ ప్రైవేట్ బ్యాంకుల్లో ఒకటైన ఐసీఐసీఐ బ్యాంక్, ఆగస్టు 1 నుంచి పేమెంట్ అగ్రిగేటర్లపై ఛార్జీలు విధించడం ప్రారంభించింది. ఫోన్‌పే, గూగుల్ పే వంటి సంస్థలు జరిపే వ్యాపార లావాదేవీలపై ఈ ఛార్జీలు వర్తిస్తాయి. ఈ ఛార్జీల భారం ప్రస్తుతానికి వినియోగదారులపై నేరుగా పడనప్పటికీ, ఈ పరిణామం పేమెంట్ సర్వీస్ ప్రొవైడర్ల ఆర్థిక లెక్కలను మార్చే అవకాశం ఉందని పరిశ్రమ వర్గాలు అంటున్నాయి. ఐసీఐసీఐ బ్యాంక్ బాటలోనే ఇతర బ్యాంకులు కూడా నడిచే సూచనలు కనిపిస్తున్నాయని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

## మాజీ గవర్నర్ సత్యపాల్ మాలిక్ కన్నుమూత

జమ్ముకశ్మీర్ మాజీ గవర్నర్ బీజేపీ సీనియర్ నాయకుడు సత్యపాల్ మాలిక్ కన్నుమూశారు. దీర్ఘకాలిక అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న ఆయన న్యూఢిల్లీలోని రామ్ మనోహర్ లోహియా ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మంగళవారం మధ్యాహ్నం 1 గంట సమయంలో తుదిశ్వాస విడిచారు. ఆయన మరణవార్త తెలుసుకున్న పలువురు నేతలు సంతాపం వ్యక్తం చేస్తున్నారు. 2018 ఆగస్టు 23 నుంచి 2019 అక్టోబర్ 30 వరకు జమ్ముకశ్మీర్ గవర్నర్‌గా ఆయన పనిచేశారు. ఆయన జమ్ము కశ్మీర్ గవర్నర్‌గా ఉన్న సమయంలోనే ఆర్టికల్ 370 రద్దు జరిగింది. ఆ తర్వాత ఆయన గోవా గవర్నర్‌గా నియమితులయ్యారు. తర్వాత అక్టోబర్ 2022 వరకూ మేఘాలయ గవర్నర్‌గా పని చేశారు. సత్యపాల్ మాలిక్‌పై అనేక అవినీతి ఆరోపణలు వచ్చిన విషయం తెలిసిందే. కిష్టార్‌లోని కిరు జలవిద్యుత్తు ఉత్పత్తి కేంద్రం టెండర్ ప్రక్రియలో అవకతవకలు జరిగాయని, ప్రాజెక్టు సివిల్ వర్క్స్ కోసం పటేల్ ఇంజినీరింగ్ సంస్థకు చెందిన ఫైల్‌ను ఆమోదించేందుకు రూ.300 కోట్లు లంచం తీసుకున్నట్టు ఆరోపణలు ఉన్నాయి. ఈ కేసులో సత్యపాల్ మాలిక్‌పై సీబీఐ చార్జ్‌షీట్ కూడా దాఖలు చేసింది.



# రాష్ట్రవ్యాప్తంగా బీజేపీ క్రమంగా విస్తరిస్తోంది

-మొదటిపేజీ తరువాయి

కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలకు చెందిన 300 మంది కార్యకర్తలతో కలిసి బిజెపిలో చేరారు.పార్టీలో చేరిన వారికి రాంచందర్ రావు కండువా కప్పి బిజెపి పాఎర్టి లోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎన్. రాంచందర్ రావు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా బీజేపీ క్రమంగా విస్తరిస్తోంది. ప్రజలు ఇప్పటికే బీఆర్ఎస్ అవినీతి పాలనను చూసారు. కాంగ్రెస్ పార్టీ ప్రజావ్యతిరేక పాలనను కూడా చూశారు. ఇప్పుడు భారతీయ జనతా పార్టీకి ఒక్క అవకాశం ఇవ్వాలని భావిస్తున్నారు.కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ ప్రజల కోసం పనిచేయలేదు. ప్రజా సమస్యలపై పోరాటాలు చేయలేదు. గతంలో బిజెపి మాజీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ నాయకత్వంలో మాత్రమే బిజెపి ప్రజల సమస్యలపై ఉద్యమాలు చేసింది.గత బీఆర్ఎస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా బిజెపి నిరంతరం పోరాటం చేసింది. కానీ ఆ పోరాటాల ఫలితాలను కాంగ్రెస్ పార్టీ పొంది, ఆ పార్టీ అధికారంలోకి వచ్చింది.ఇప్పుడు ప్రజలు బిజెపి ని అధికారంలోకి తీసుకురావడానికి సిద్ధంగా ఉన్నారు.కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత విద్యార్థులు, నిరుద్యోగులు, యువత, మహిళలు, రైతులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. తీవ్రమైన యాతన అనుభవిస్తున్నారు.పెద్దపల్లి జిల్లాలో వ్యవసాయం చేసేవారు అధికంగా ఉన్నారు.కేంద్ర ప్రభుత్వం అవసరానికి మించిన ఎరువులను రాష్ట్రానికి అందిస్తోంది. ఎక్కడా ఎరువుల కొరత లేదు.2024?25 రబీ సీజన్‌లో రాష్ట్రానికి అవసరమైన యూరియా పరిమాణం 9.80 లక్షల మెట్రిక్ టన్నులు కాగా, కేంద్రం 12.47 లక్షల మెట్రిక్ టన్నులు సరఫరా చేసింది. అంటే అవసరానికి మించి అధికంగా ఇచ్చింది.అయినా కూడా రాష్ట్రంలో ఎరువులు బ్లాక్ మార్కెట్‌కి చేరుతున్నాయి. ఇది పూర్తిగా రాష్ట్ర ప్రభుత్వ నిర్వాకం వల్ల జరుగుతోంది.ఎరువుల దుకాణాలపై రాష్ట్ర



ప్రభుత్వానికి ఎలాంటి నియంత్రణ లేదు. మానిటరింగ్ లేకపోవడం, వ్యవసాయ శాఖ అలసత్వం, బ్లాక్ మార్కెట్ నిరోధించడంలో విఫలమవడం ప్రధాన కారణాలు.బ్లాక్ మార్కెట్‌కు ప్రోత్సాహం ఇస్తూ దళారులకు సహకారం అందిస్తోంది రాష్ట్ర ప్రభుత్వం.రైతులకు యూరియా కొరత తీరేందుకు రూ. 6300 కోట్ల వ్యయంతో కేంద్రం రామగుండం ఎరువుల కర్మాగారాన్ని పునఃప్రారంభించింది. పెద్దపల్లి నియోజకవర్గానికి దాదాపు రూ. 20 వేల కోట్ల అభివృద్ధి పనులను కేంద్ర ప్రభుత్వం చేపట్టింది. ఆగస్టు 2న పీఎం కిసాన్ 20వ విడత నిధులుగా దేశవ్యాప్తంగా 9.7 కోట్ల మంది రైతుల ఖాతాల్లోకి రూ. 20,500 కోట్లు నేరుగా జమచేయడం జరిగింది.ఎన్టీపీసీ ద్వారా 2600 మెగావాట్లతో పాటు ఫ్లోటింగ్ సోలార్ ప్లాంట్ల ద్వారా 4310 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి జరుగుతోంది. తెలంగాణ సూపర్ థర్మల్ పవర్ ప్రాజెక్ట్ నిర్మాణాన్ని పూర్తి చేసిన ఘనత కూడా మోదీ ప్రభుత్వానిదే.కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో పెద్దపల్లి జిల్లాను వేలకోట్ల రూపాయలతో అభివృద్ధి చేస్తామని చెప్పింది. కానీ గత 19 నెలల పాలనలో ఈ జిల్లాను పూర్తిగా విస్మరించింది. అందువల్ల ప్రజలు కాంగ్రెస్ పార్టీని క్షమించరు.రైతు భరోసా కింద ఎకరానికి రూ. 15 వేలు ఇస్తామని హామీ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ, అధికారంలోకి వచ్చాక మాటతప్పింది.స్థానిక సంస్థల ఎన్నికలు సమీపిస్తున్నందున తాత్కాలికంగా రెండు విడతల్లో కేవలం రూ. 6 వేల చొప్పున రైతుల ఖాతాల్లో జమ చేసింది.ఒకవైపు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను మరిచిపోయింది. మరోవైపు కేంద్రం మాత్రం వేలకోట్ల రూపాయలతో రైతుల సంక్షేమం కోసం పనిచేస్తోంది.మోదీ ప్రభుత్వం లక్షల కోట్ల రూపాయల ఎరువుల సబ్సిడీని ఆయా కంపెనీలకు చెల్లించి రైతులకు తక్కువ ధరకు ఎరువులు అందిస్తోంది. ఎక్కడా కొరత లేకుండా సరఫరా చేస్తోంది. కానీ రాష్ట్రంలో మాత్రం బ్లాక్ మార్కెట్‌కు ఎరువులు తరలిస్తూ ఎరువుల కొరతకు కాంగ్రెస్ ప్రభుత్వం కారణమవుతోంది.కాంగ్రెస్ పార్టీ కేవలం కులాలు, మతాలతో రాజకీయం చేస్తోంది. ప్రజల సంక్షేమం వైపు అసలు దృష్టి లేదు.తెలంగాణ ఎన్నికల ప్రచారంలో భాగంగా కామారెడ్డిలో బీసీ డిక్లరేషన్‌ను కాంగ్రెస్ విడుదల చేసింది. బీసీలకు 42% రిజర్వేషన్లు కల్పిస్తామని హామీ ఇచ్చింది.కానీ ఇప్పుడు ఆ 42% బీసీ రిజర్వేషన్లలో 10% మతపరమైన ముస్లింల రిజర్వేషన్లను చేర్చే ప్రయత్నం చేస్తోంది.బీసీలకు న్యాయం చేయాలంటే నిజమైన 42% రిజర్వేషన్లను అమలు చేయాలి. మతపరమైన రిజర్వేషన్లు రాజ్యాంగ విరుద్ధం. బీసీలకు 42% రిజర్వేషన్లు ఇవ్వడం ఇష్టంలేకనే, ఢిల్లీలో ధర్నాల పేరుతో నాటకాలు ఆడుతోంది కాంగ్రెస్.దేశాన్ని దశాబ్దాల పాటు పాలించిన కాంగ్రెస్ పార్టీ బీసీలకు చేసిందేమీ లేదు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ఎప్పుడూ బీసీని ముఖ్యమంత్రిగా నియమించలేదు.కామారెడ్డి బీసీ డిక్లరేషన్‌లో ఇచ్చిన హామీలు అమలు చేయకుండా బీసీలను మోసం చేసింది. నమ్మకద్రోహం చేసింది.రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపిని గెలిపించేందుకు ప్రతి కార్యకర్త, ప్రతి బూత్ స్థాయి నాయకుడు ఐకమత్యంగా కృషి చేయాలి.

# పేపర్ బ్యాలెట్ విధానంలోనే ఎన్నికలు నిర్వహించాలి

**న్యూఢిల్లీ :** ఈవీఎంలపై దేశ ప్రజల్లో అనేక అనుమానాలు ఉన్నాయని, వాటి పట్ల ప్రజలు విశ్వసనీయతను కోల్పోయారని బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పేర్కొన్నారు. త్వరలో జరగబోయే బీహార్ అసెంబ్లీ ఎన్నికలతో పాటు తర్వాత వచ్చే సాధారణ ఎన్నికల్లోనూ పేపర్ బ్యాలెట్ విధానంలోనే ఎన్నికలు నిర్వహించాలని కేంద్ర ఎన్నికల సంఘానికి విజ్ఞప్తి చేశామని కేటీఆర్ పేర్కొన్నారు. కేంద్ర ఎన్నికల సంఘంతో సమావేశం అనంతరం కేటీఆర్ ఢిల్లీలో మీడియాతో మాట్లాడారు.

ఇవాళ ఈసీ ముందు ఆరేడు విషయాలు కుండబద్దలు కొట్టినట్టు మా పార్టీ అభిప్రాయం చెప్పాం. అందులో ఒకటి ప్రపంచ వ్యాప్తంగా ఈ రోజు అమెరికా లాంటి దేశాలు కానీ, యూకే, జర్మనీ, ఇటలీ కానీ, ఇంకా చాలా దేశాలు కొంతకాలం వరకు ఈవీఎంలను ప్రయోగాత్మకంగా అమలు చేసినప్పటికీ, ప్రజల్లో వాటిపై విశ్వాసం లేకుండా పోయింది. ఈ క్రమంలో ఈవీఎంలను రద్దు చేసి పేపర్ బ్యాలెట్ విధానాన్ని అమలు చేస్తున్నాయి. ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశమైన భారత్‌లో దాదాపు 100 కోట్ల మంది ఓటర్లు ఉన్నారు. ఇలాంటి దేశంలో ఈవీఎంల వల్ల నష్టం జరుగుతున్నది. మేం వేసిన వారికి ఓటు పడడం లేదని ప్రజల్లో అభిప్రాయం వ్యక్తమవుతున్నది. ఈ క్రమంలో ఈవీఎంలను పక్కనపెట్టి, పేపర్ బ్యాలెట్‌లను తేవాలని మా పార్టీ తరపున ఎన్నికల కమిషన్‌ను కోరాం. పేపర్ బ్యాలెట్ విధానాన్ని నవంబర్‌లో జరిగే బీహార్ ఎన్నికల్లో అమలు చేయాలని కోరాం. ఆ తర్వాత వచ్చే సాధారణ ఎన్నికల్లోనూ పేపర్ బ్యాలెట్ విధానం అమలు చేయాలని మా పార్టీ తరపున కుండబద్దలు కొట్టినట్టు మా పార్టీ అభిప్రాయం చెప్పామని కేటీఆర్ తెలిపారు.

**ఆ పార్టీని శిక్షించాల్సిన బాధ్యత కూడా ఈసీ మీద ఉంది..**

ఎన్నికల సమయంలో పార్టీలు ఇచ్చే అడ్డగోలు హామీలు, తెలంగాణలో చూస్తే కాంగ్రెస్ పార్టీ ఇష్టమొచ్చినట్టు 420 హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేసి మభ్యపెట్టి గెలిచింది.



ఈ విషయాలన్నింటిని ఈసీకి వివరంగా చెప్పాం. ఎన్నికల్లో ఇచ్చిన మేనిఫెస్టోకి రాజకీయ పార్టీలు కట్టుబడి ఉండకపోతే తప్పకుండా ఆ పార్టీని శిక్షించాల్సిన బాధ్యత కూడా ఈసీ మీద ఉంది. ఎన్నికల్లో ప్రజలను వంచించే ఏ పార్టీ అయినా అధికారంలోకి వచ్చాక మోసం చేస్తే సభ్యత్వాన్ని రద్దు చేసే విధంగా, ఎన్నికల్లో పాల్గొనకుండా అనర్హులుగా ప్రకటించేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశామని కేటీఆర్ పేర్కొన్నారు. ఇండియాలో ఎన్నికల సంస్కరణలు రావాలి. ప్రజలను ప్రలోభ పెట్టుడుతున్న పార్టీలు, వంచిస్తున్న విషయాలపై చర్చ జరిగిందని కేటీఆర్ తెలిపారు.

**కారు గుర్తును పోలిన సింబల్స్‌ను తొలగించాలని కోరాం..**

20 ఏండ్లుగా ఒక అంశంలో బీఆర్ఎస్ పార్టీ పోరాటం చేస్తుంది. కారు గుర్తును పోలిన సింబల్స్ దాదాపు 9 వరకు ఉన్నాయి. ఉదాహరణకు 2019 ఎన్నికల్లో భువనగిరిలో 5 వేల ఓట్లతో బీఆర్ఎస్ పార్టీ ఓడిపోయింది. కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి గెలిచారు. తమ పార్టీ తరపున పోటీ చేసిన బూర నర్సయ్య ఓడిపోయారు. కారు గుర్తును పోలిన రోడ్డు రోలర్‌కు 27 వేల ఓట్లు వచ్చాయి. ఇలా ఎన్నో సందర్భాల్లో మా పార్టీకి తీవ్ర నష్టం జరిగింది. మొన్న జరిగిన సాధారణ ఎన్నికల్లో 14 స్థానాల్లో 6 వేల కంటే తక్కువ ఓట్లతో ఓడిపోయాం. కారు గుర్తును పోలిన గుర్తుల వల్లే నష్టం జరిగింది. ఈ సింబల్స్‌ను తొలగించాలని కోరాం. ఎన్నికల కమిషన్ రాష్ట్రాల్లో పర్యటించాలి. ప్రజలతో ఇంటరాక్షన్ అవ్వాలి అని కోరాం. సంస్కరణలు తీసుకురావాలని వివరంగా చెప్పాం. అన్ని సానుకూలంగా విన్నారు. ఈవీఎం ఓటింగ్ ప్రక్రియలో ఉన్న అనుమానాలను నివృత్తి చేయాలని కోరాం. ఈవీఎంలను తొలగించాలని నొక్కి చెప్పామని కేటీఆర్ స్పష్టం చేశారు.

# హైదరాబాద్ వాసుల కష్టాలు తీరబోతున్నాయి

**హైదరాబాద్ :** విశ్వనగరం హైదరాబాద్‌లో అతిపెద్ద సమస్య ట్రాఫిక్.. డ్రెయినేజీ వ్యవస్థ సరిగా లేకపోవడంతో నగర వాసులు నరకం అనుభవిస్తున్నారు. చిన్నపాటి వర్షం పడినా కిలోమీటర్లకొద్ది ట్రాఫిక్ నిలిచిపోతోంది. గంటలకొద్ది రోడ్లపైనే ఉండాల్సిన పరిస్థితి. ఈ సమస్య పరిష్కారమే లక్ష్యంగా ప్రభుత్వాలు ఫ్లై ఓవర్లు నిర్మస్తున్నాయి. మెట్రో విస్తరణకు కూడా ప్రణాళిక సిద్ధం చేస్తోంది. కానీ సమస్యకు శాశ్వత పరిష్కారం కావడం లేదు. ఈ క్రమంలో తాజాగా కేబీఆర్ పార్కు చుట్టూ ఫ్లై ఓవర్లు, అండర్‌పాస్‌లు నిర్మాణం చేపట్టాలని గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (జీహెచ్ఎంసీ) సన్నాహాలు చేస్తోంది. అయితే, ఈ ప్రాజెక్ట్‌లు పార్కు ఈకో సెన్సిటివ్ జోన్ (ఈఎస్‌జెడ్)పై ప్రభావం చూపే అవకాశం, చెట్ల తొలగింపు అంశంపై జీవ వైవిధ్యాన్ని కాపాడేందుకు సరికొత్త డిజైన్లతో పనులు చేపట్టేందుకు జీహెచ్ఎంసీ సిద్ధమవుతోంది.కేబీఆర్ పార్కు చుట్టూ ఆరు కూడళ్ల వద్ద ట్రాఫిక్ రద్దీని తగ్గించేందుకు పైవంతెనలు, అండర్ పాస్‌ల నిర్మాణం జరగనుంది. ఈ ప్రాజెక్ట్ కోసం 307 ఆస్తుల సేకరణ అవసరమని, ఈ ప్రక్రియను వేగవంతం చేస్తున్నట్లు జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్వీ కర్ణన్ తెలిపారు. ఈ అభివృద్ధి పనులు నగరంలో రవాణా సౌలభ్యాన్ని మెరుగుపరచడమే లక్ష్యంగా ఉన్నప్పటికీ, పర్యావరణ ప్రభావంపై ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. గత ప్రభుత్వం రూపొందించిన వ్యూహాత్మక రహదారుల అభివృద్ధి కార్యక్రమం(ఎస్ఆర్‌డీపీ) డిజైన్లు ఈఎస్‌జెడ్‌ను దెబ్బతీసే అవకాశం ఉండటంతో కాంగ్రెస్ ప్రభుత్వం కొత్త డిజైన్లను రూపొందించింది.కొత్త డిజైన్ల ప్రకారం, పైవంతెనలు, అండర్‌పాస్‌ల నిర్మాణం కోసం 1,942 చెట్లను తొలగించాల్సి ఉంటుందని అధికారులు



అంచనా వేశారు. ఈ చెట్లలో సగం వృక్షాలను వేరే ప్రాంతాల్లో తిరిగి నాటే ప్రణాళిక ఉన్నట్లు ముఖ్య ఇంజినీరు భాస్కర్‌రెడ్డి తెలిపారు. అయినప్పటికీ, ఈ పెద్ద ఎత్తున చెట్ల తొలగింపు కేబీఆర్ పార్కు యొక్క జీవవైవిధ్యంపై, స్థానిక వాతావరణంపై గణనీయమైన ప్రభావం చూపవచ్చనే ఆందోళనలు ఉన్నాయి. పార్కు చుట్టూ ఉన్న ఈఎస్‌జెడ్ హైదరాబాద్‌లో పర్యావరణ సమతులతకు కీలకమైన ప్రాంతంగా ఉంది. చెట్ల తొలగింపు, నిర్మాణ పనుల వల్ల గాలి కాలుష్యం, ఉష్ణోగ్రత పెరుగుదల వంటి సమస్యలు తలెత్తే అవకాశం ఉంది.కంటోన్మెంట్ నియోజకవర్గంలో ఏఓసీ (ఆర్మీ ఆర్డినెన్స్ కార్ప్స్) రోడ్లు తరచూ రక్షణ శాఖ మూసివేస్తోంది. ఈ సమస్యను పరిష్కరించేందుకు 6 కి.మీ. పొడవైన ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణానికి టెండర్లు పిలిచారు. ఈ కారిడార్ పూర్తయితే, మల్కాజ్‌గిరి సికింద్రాబాద్ మధ్య రాకపోకలు ఏఓసీ రోడ్లపై ఆధారపడకుండా సాగనున్నాయి. మొత్తంగా ఈ ప్రాజెక్ట్‌లు ట్రాఫిక్ సమస్యను చాలా వరకు పరిష్కరిస్తాయని అంచనా. అయితే నిర్మాణం పూర్తయ్యే వరకూ సమస్య మరింత ఇబ్బందిగా మారుతుంది.

## తన సోదరుడికి మంత్రి పదవి ఇచ్చే స్టేజ్‌లో తాను లేను

**ఢిల్లీ:** తన సోదరుడు రాజగోపాల్‌రెడ్డి వ్యాఖ్యలపై మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి స్పందించారు. మంత్రి పదవులు విషయంలో హైకమాండ్, సీఎం నిర్ణయాలు తీసుకుంటారన్నారు. తన సోదరుడికి మంత్రి పదవి ఇచ్చే స్టేజ్‌లో తాను లేనంటూ వెంకట్‌రెడ్డి వ్యాఖ్యానించారు. కేంద్ర పెద్దలు మాటిచ్చిన విషయం తనకు తెలియదన్న కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి.. తాను మొదటి నుంచి ఎన్ఎస్‌యూఐ, కాంగ్రెస్ పార్టీలో ఉన్నానన్నారు. మంత్రి వర్గంలో నేనొక సీనియర్ మంత్రినని.. నేనెప్పుడూ తన మంత్రి పదవి కోసం ఢిల్లీ రాలేదంటూ ఆయన చెప్పుకొచ్చారు. రెండు నెలల్లో ఢిల్లీలో తెలంగాణ భవన్ నిర్మాణానికి టెండర్లు పిలుస్తామని మంత్రి కోమటిరెడ్డి అన్నారు. కేసీఆర్ రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చారు. సీఎం రేవంత్ రెడ్డి ట్రీమ్ లైన్ చేసుకుంటూ వెళ్తున్నారని మంత్రి అన్నారు. కాగా, మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి మరోసారి సంచలన వ్యాఖ్యలు చేసిన సంగతి తెలిసిందే. మునుగోడు ప్రజల కోసం ఎంత దూరమైనా ప్రయాణం చేస్తానన్నారు. మళ్లీ ఏ త్యాగానికైనా సిద్ధం.. ఎంత దూరమైన పోతా" అంటూ వ్యాఖ్యానించారు. "ఎల్‌బీ నగర్ నుంచి పోటీ చేస్తే నాకు మంత్రి పదవి వచ్చేది. మునుగోడు ప్రజల కోసం నేను మంత్రి పదవి వదులుకున్నాను. ..నేను పార్టీలోకి వచ్చినప్పుడు మంత్రి పదవి ఇస్తానన్నారు. భువనగిరి ఎంపీ స్థానాన్ని గెలిపించినప్పుడు కూడా మంత్రి పదవి ఇస్తామన్నారు. మంత్రి పదవి వస్తే మునుగోడు ప్రజలకు మంచి జరుగుతుందని ప్రజల ఆలోచన. పదవులను అడ్డుపెట్టుకొని సంపాదించే వాడిని కాదు. నా స్వార్థం కోసం మంత్రి పదవి అడగట్లేదు" అంటూ ఆయన చెప్పుకొచ్చారు.

## ఇందిరమ్మ ప్రభుత్వం అంటేనే పేదల ప్రభుత్వం

-మొదటిపేజీ తరువాయి

రాష్ట్రంలో 5 లక్షల కొత్త రేషన్ కార్డులు పంపిణీ చేశామన్నారు. రాబోయే ఏ ఎన్నికల్లో అయినా ఇందిరమ్మ ప్రభుత్వానికి అండగా ఉండాలని ప్రజలను కోరారు. ఇందిరమ్మ ప్రభుత్వంలో పేదవాడి కోసం అన్ని సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తున్నామని మంత్రి పేర్కొన్నారు. తిరుమలాయపాలెం మండలానికి ఒక ఐటీఐ కళాశాల మంజూరు చేశామని, ప్రభుత్వ ఆసుపత్రికి ఆధునికీకరణ చేస్తున్నామని వెల్లడించారు. మండల అభివృద్ధికి రూ.75 కోట్లు కేటాయించామన్నారు. పేదవాడి ఆకలి తీర్చే ఉద్దేశంతో సన్నబియ్యం పంపిణీ చేస్తున్న ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కుతుందని పేర్కొన్నారు. ధరణి పోర్టల్‌ను రద్దు చేశామని.. పేద రైతుల కోసం భూభారతి తీసుకొచ్చామన్నారు.

**బాలికలకు సైకిళ్ల పంపిణీ..**

ఏదులాపురం జిల్లా పరిషత్ హైస్కూల్ ఆవరణలో ఖమ్మం రూరల్ మండలం, ఏదులాపురం మున్సిపాలిటీ, 1, 59, 60వ డివిజన్లకు చెందిన 8వ తరగతి బాలికలకు మంత్రి సైకిళ్లు పంపిణీ చేశారు. పీఎస్ఆర్ ఛారిటబుల్ ట్రస్ట్ తరుపున మంగళవారం సైకిళ్లను పంపిణీ చేశారు. వచ్చే ఏడాది నుంచి స్కూల్ విద్యార్థులతో పాటు జూనియర్ కాలేజీ విద్యార్థులకు కూడా సైకిళ్లు ఇవ్వబోతున్నట్లు చెప్పారు.

## 60 కోట్ల పెన్షన్ రికవరీ

-మొదటిపేజీ తరువాయి

ఏకంగా 60 కోట్ల రూపాయల పింఛను మొత్తాన్ని రికవరీ చేసేందుకు అధికారులు రెడీ అవుతున్నారు. మరి ఎందుకు ప్రభుత్వం ఇలాంటి చర్యలకు ఆదేశించింది.. ఎవరి పింఛన్లు రికవరీ చేయనున్నారు అనే వివరాలు మీకోసం..చనిపోయిన వారికి మంజూరు చేసిన పింఛన్లను రికవరీ చేయాల్సిందిగా తెలంగాణ ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. సంవత్సర క్రితం చనిపోయిన పింఛనుదారులకు కూడా చేయూత పెన్షన్లు అందజేశారు. ఈ క్రమంలో పోయిన సంవత్సరం నుంచి ఇప్పటి వరకు ఇలా 28 వేల మందికి రూ.60 కోట్ల మేర చెల్లింపులు జరిగినట్టు గ్రామీణ దారిద్ర్య నిర్మూలనా సంస్థ (సెర్ప్) తాజాగా గుర్తించిందిచేయూత పింఛన్లు అందుకుంటూ మరణించిన పలు విభాగాల లబ్ధిదారుల వివరాలను వారి కుటుంబ సభ్యులు అధికారులకు తెలియజేయలేదు. దీంతో సంవత్సర కాలంగా చనిపోయిన వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులు, ఇతర కేటగిరీ లబ్ధిదారులకు పింఛన్లు అందిస్తున్నారు. అందువల్లే ఈ సమస్య ఎదురయ్యిందని అధికారులు తెలిపారు. ఈ లబ్దిదారుల్లో కొందరికి నెలకు రూ.2,016, దివ్యాంగులకు నెలకు 4,016 రూపాయల చొప్పున సంవత్సర కాలం పాటు ప్రతి నెల వారి ఖాతాలో జమ చేస్తూ వస్తున్నారు. తాజాగా ఈ విషయం వెలుగులోకి రావడంతో.. సదరు పింఛన్‌దారుల కుటుంబీకుల నుంచి ఈ మొత్తాన్ని రికవరీ చేయడానికి అధికారులు చర్యలు చేపట్టారు.దీనికి సంబంధించి అధికారులు ఆదేశాలు జారీ చేశారు. మరణించిన లబ్ధిదారులు పేరు మీద జమ అయిన మొత్తాన్ని వారి కుటుంబ సభ్యులు.. చనిపోయిన వారి బ్యాంక్ డెబిట్ కార్డులను ఉపయోగించి.. ఏటీఎంల నుంచి డబ్బు డ్రా చేసినట్లుగా అధికారులు గుర్తించారు. దీంతోపాటుగా మరణించిన 28 వేల మంది పింఛనుదారుల పేర్లను జాబితా నుంచి తొలగించిన్లుగా అధికారులు ప్రకటించారు. అలానే వృద్ధాప్య పింఛన్లకు సంబంధించి.. మరణించిన వారి భార్య లేదా భర్తకు పెన్షన్ అందించేందుకు అధికారులు చర్యలు చేపడుతున్నారు.పింఛన్ల జారీలో మోసాలను అరికట్టడానికి.. సమస్యలను తొలగించడానికి రేవంత్ సర్కార్ కీలక నిర్ణయం తీసుకున్న సంగతి తెలిసిందే. గత నెల అనగా జులై 29 నుంచి జూలై పింఛన్ పంపిణీ కోసం రాష్ట్రవ్యాప్తంగా ఫేషియల్ రికగ్నిషన్ విధానాన్ని అమలు చేస్తామని తెలిపారు. పెన్షన్ లబ్ధిదారుల్లో కొందరికి వేలిముద్రలు సరిగా లేకపోవడంతో పాటుగా మోసాలను అరికట్టేందుకు ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. మొదటి విడతలో భాగంగా పోస్టాఫీసుల ద్వారా పెన్షన్ పొందే 23 లక్షల మందికి ఈ విధానాన్ని వర్తింపచేయనున్నారు. దీనికోసం ప్రత్యేక యాప్, కొత్త స్మార్ట్‌ఫోన్లు, సిబ్బందికి శిక్షణ వంటి పనులు పూర్తి చేశారు. ఈ కొత్త విధానంలో పెన్షన్ల పంపిణీలో పారదర్శకత పెరుగుతుందని ప్రభుత్వం భావిస్తోంది.

## ఏడు నెలలు...148 మంది అధికారులు

**ప్రతి 3 రోజులలో ఇద్దరు ట్రాప్**

**కొనసాగుతున్న ఏసీబీ దూకుడు**

**హైదరాబాద్ :** తెలంగాణ ఏసీబీ జనవరి నుంచి జూలై వరకు 148 కేసులు నమోదు చేసింది. 93 ట్రాప్ కేసులు, 9 ఆదాయానికి మించిన ఆస్తుల కేసులు, 15 క్రిమినల్ దుష్ప్రవర్తన కేసులు, 11 రెగ్యులర్ ఎంక్వైరీలు, 17 ఆకస్మిక తనిఖీలు ఉన్నట్లు వెల్లడించింది.గత కొద్ది నెలలుగా తెలంగాణ ఏసీబీ దూకుడుగా ముందుకెళ్తోంది. అవినీతి అధికారులను పక్కాగా పట్టేసుకునే పనిలో ఉంటోంది. గతేడాది కూడా భారీగానే కేసుల సంఖ్య నమోదైంది. ఈ ఏడాదిలోనూ ఎక్కువ సంఖ్యలోనే అధికారులు, సిబ్బంది చిక్కుతున్నారు. జనవరి నుంచి జూలై నెల వరకు నమోదైన కేసుల వివరాలను ఏసీబీ ఓ ప్రకటన ద్వారా వెల్లడించింది.తెలంగాణ అవినీతి నిరోధక శాఖ? (ఏసీబీ) జూలైలో 13 ట్రాప్ కేసులు నమోదు చేసింది. అంతేకాకుండా ఒక ఆదాయానికి మించిన ఆస్తుల కేసు, ఒక క్రిమినల్ దుష్ప్రవర్తన కేసు, ఒక సాధారణ విచారణ, ఆరు ఆకస్మిక తనిఖీలతో సహా మొత్తం 22 కేసులను నమోదు చేసింది.ఇద్దరు ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు/ప్రైవేటు వ్యక్తులతో సహా 20 మంది ప్రభుత్వ ఉద్యోగులను ట్రాప్ చేసి అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్లు ఏసీబీ అధికారి ఒకరు తెలిపారు. వివిధ శాఖల ట్రాప్ కేసుల్లో రూ.5.75 లక్షలు స్వాధీనం చేసుకున్నారు. అక్రమాస్తుల కేసులో రూ.11.5 కోట్ల విలువైన ఆస్తులు బయటపడ్డాయి. ఆర్టీఏ చెక్ పోస్టులు, సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో నిర్వహించిన ఆకస్మిక తనిఖీల్లో లెక్కల్లో చూపని రూ.1.49 లక్షలు పట్టుబడ్డాయి.2025 జనవరి నుంచి జూలై మధ్య కాలంలో ఏసీబీ 148 కేసులను నమోదు చేసింది. 93 ట్రాప్ కేసులు, 9 ఆదాయానికి మించిన ఆస్తుల కేసులు, 15 క్రిమినల్ దుష్ప్రవర్తన కేసులు, 11 రెగ్యులర్ ఎంక్వైరీలు, 17 ఆకస్మిక తనిఖీలు మరియు 3 వివేకవంతమైన విచారణలు ఉన్నాయి. 10 మంది ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు / ప్రైవేట్ వ్యక్తులతో సహా 145 మంది ప్రభుత్వ ఉద్యోగుల ట్రాప్ కేసులలో 30 లక్షల రూపాయలను స్వాధీనం చేసుకున్నారు.2025 జూలైలో?. 21 కేసులను ఖరారు చేసి తుది నివేదికలను ఏసీబీ ప్రభుత్వానికి పంపింది. జనవరి 2025 నుంచి జూలై 2025 మధ్య కాలంలో నమోదైన కేసులను కూడా ఖరారు చేసి తుది నివేదికలను ప్రభుత్వానికి అందజేసింది.ఏసీబీ డైరెక్టర్ జనరల్? ఈ నెల 23న అర్ధ వార్షిక క్రైమ్ రివ్యూ మీటింగ్ నిర్వహించారు. దీర్ఘకాలంగా పెండింగ్ లో ఉన్న కేసులను సమీక్షించి దర్యాప్తు వేగవంతం చేసి ప్రధాన కార్యాలయానికి నివేదికలు సమర్పించాలని దర్యాప్తు అధికారులను ఆదేశించారు.

## సంపాదకీయం

# ఆ ఒక్కటీ నేర్చుకుంటే..? ఏఐతో నో రిస్క్!

నేటి జాబ్ మార్కెట్లో మెషీన్ లెర్నింగ్, కోడింగ్‌ల హవా నడుస్తోంది. వీటిలో మంచి నైపుణ్యం ఉన్న వారికి ఉద్యోగ అవకాశాలు ఎక్కువగా ఉంటున్నాయి. అయితే ఈ ఉద్యోగాలకు కూడా ఏఐ నుంచి ముప్పు వాటిల్లే ప్రమాదం ఉందని పలువురు అభిప్రాయపడుతున్నారు. కానీ ఓ స్కిల్‌ని మాత్రం ఎట్టి పరిస్థితుల్లోనూ ఏఐ రీప్లేస్ చేయలేదని మీకు తెలుసా? ప్రపంచ వ్యాప్తంగా సాంకేతికత కొత్త పుంతలు తొక్కుతోంది. ప్రతి రంగంలోనూ టెక్నాలజీ ఆధారంగా సేవలు మొదలైపోయాయి. ఇక, టెక్నాలజీకి కొత్త అప్డేట్‌లా అభివృద్ధి చేసిన ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (కృత్రిమ మేధ) అద్భుతాలు చేస్తోంది. గంటల్లో చేసే పనిని నిమిషాలు, సెకండ్లలో చేస్తూ ఆ పనిచేసే మనుషులకు ముచ్చెమటలు పట్టిస్తోంది. ప్రత్యేకించి సాఫ్ట్‌వేర్ లాంటి రంగాల్లో అయితే ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఉద్యోగులకు సవాల్ విసురుతోంది. ఇప్పటికే కొన్ని సాంకేతిక, ప్రోగ్రామింగ్ పనుల్లో ఉద్యోగులకు కృత్రిమ మేధ ప్రత్యామ్నాయంగా మారిపోయింది. కానీ ఓ స్కిల్‌ని మాత్రం ఎట్టి పరిస్థితుల్లోనూ ఏఐ రీప్లేస్ చేయలేదని అమెరికాకు చెందిన మార్కెటింగ్ ప్రొఫెసర్ స్కాట్ గాల్లోవే చెబుతున్నారు.. న్యూయార్క్ లోని ఓ యూనివర్సిటీలో మార్కెటింగ్ ప్రొఫెసర్‌గా పనిచేస్తున్న స్కాట్ గాల్లోవే సొంతంగా ఓ కంపెనీని స్థాపించి దానిని విజయవంతంగా నడిపారు. తరువాత దానిని 130 మిలియన్ డాలర్లకు విక్రయించి భారీ లాభాలు ఆర్జించారు. ఆయన నేటి తరం యువతీ యువకుల కోసం కొన్ని కీలక విషయాలు తెలిపారు. ఉద్యోగం కోసం ప్రయత్నించే అభ్యర్థులకు 'స్టోరీ టెల్లింగ్' నైపుణ్యం చాలా కీలకం. ఇది నా అనుభవంతో తెలుసుకున్నాను. పూర్తిగా టెక్నాలజీపైనే ఆధారపడుతున్న ఈ రోజుల్లోనూ, మన మనస్సులో ఉన్నది అత్యంత ప్రభావవంతంగా చెప్పగలగడం చాలా కీలకం. తగిన సమాచారం, చిత్రాలు, ఇన్ఫోగ్రాఫిక్స్‌తో మన ఆలోచనలను వ్యక్తపర్చడం, ఇతరులకు వాటిపై అవగాహన కల్పించడం చాలా అవసరం. వాస్తవం ఏమిటంటే, కమ్యూనికేషన్ మాధ్యమాలు మారవచ్చు. కానీ చెప్పే విధానానికి మాత్రం ఎప్పుడూ ప్రాధాన్యం తగ్గదు. అందుకే ఈ స్టోరీ టెల్లింగ్ అనేది ఎప్పటికీ కాలం చెల్లని ప్రత్యేకమైన నైపుణ్యమని స్కాట్ వివరించారు. నేటి యువత చాట్ జీపీటీ లాంటి ఏఐ టూల్స్‌పై అతిగా ఆధారపడుతున్నారు. కానీ ఇది ప్రయోజనకరమైన అలవాటు కాదు. ఏఐ, కోడింగ్ అవసరమైనప్పటికీ, స్టోరీ టెల్లింగ్ లాంటి విలువైన నైపుణ్యాలను పెంపొందించుకోవాలి. ఒక బ్రాండ్ ప్రతిష్టను పెంచడం లేదా తగ్గించడం అనేది స్టోరీ టెల్లింగ్ పైనే ఆధారపడి ఉంటుంది. రానున్న రోజుల్లో చాట్ జీపీటీ లాంటి అత్యాధునిక టెక్నాలజీలు సైతం కనుమరుగయ్యే అవకాశం లేకపోలేదు. న్యూరల్ నెట్‌వర్క్ వంటి సరికొత్త టెక్నాలజీలు తెరపైకి రావచ్చు, అప్పుడు కోడింగ్‌కు పూర్తిగా ప్రాధాన్యం తగ్గిపోతుంది. కానీ స్టోరీ టెల్లింగ్‌కు ఎప్పుడూ కాలం చెల్లదు.. ఈ కీలక నైపుణ్యాన్ని ప్రతి ఒక్కరూ అలవర్చుకోవాలి. అందుకే.. స్కిల్స్ పెంచుకోవడంపై దృష్టి పెట్టాలి. ఏఐని వాడుకోవాలి కానీ.. దానిపైనే ఆధారపడకూడదు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) ఎంత అభివృద్ధి చెందినా కొన్ని వృత్తులకు మాత్రం ప్రత్యామ్నాయంగా మారలేకపోతోంది. ఆయా వృత్తుల్లో మానవులదే పై చేయిగా నిలుస్తోంది. సృజనాత్మకత, భావోద్వేగాలకు సంబంధించిన మేధస్సు, ప్రాబ్లమ్ సాల్వింగ్ లాంటి ముఖ్యమైన పనుల్లో మనుషులను ఏఐ రీప్లేస్ చేయలేదు. అందులోనూ కౌన్సిలింగ్, ట్రస్ట్, ఎమోషనల్ కనెక్షన్‌తో సంబంధం ఉన్న పనులను చేయడం ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ తరం కాదు. ఎందుకంటే చికిత్సకు సంబంధించిన పనులు, కౌన్సిలింగ్, సలహాలు ఇచ్చేందుకు మనసు, భావోద్వేగాలతో ముడిపడి ఉంటుంది. ఆర్టిస్టుల విషయంలో అంతే.. ఆర్ట్ అనేది పూర్తిగా ఓ మానవ స్పర్శ. దానిని మనుషులు మాత్రమే ఫీల్ అయ్యి వేయగలరు. ఆర్ట్‌లో హ్యూమన్ టచ్ చూపించిన ప్రభావం ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ చూపించలేదు. అలాగే వ్యూహకర్తలు, విశ్లేషకులు విషయంలోనూ అంతే. వీరు ప్రతికూల సమయాల్లో వ్యూహాత్మకంగా ఆలోచించి పరిస్థితికి తగినట్టుగా క్లిష్టమైన నిర్ణయాలు తీసుకుంటారు. కానీ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ అలా కాదు. అది కేవలం డేటాను మాత్రమే విశ్లేషిస్తుంది. మనిషిలాగా దూరదృష్టితో ఆలోచించలేదు. ఇలా ఎన్నో రంగాలు ఏఐ మనుషులను రిప్లేస్ చేయలేనివి ఎన్నో ఉన్నాయి. ఏఐ శక్తిసామర్థ్యాలు రోజురోజుకూ గణనీయంగా పెరుగుతున్నప్పటికీ ఫౌండేషనల్ కంప్యూటేషనల్ థింకింగ్, సిస్టమ్ డిజైన్ నైపుణ్యాలు ఇప్పటికీ చాలా కీలకం. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ కోడింగ్‌లో సహాయం చేయగలిగినప్పటికీ.. అది ఇప్పటికీ లాజికల్‌గా ఆలోచించే, నిర్మాణాత్మక మార్గదర్శకత్వాన్ని అందించే సామర్థ్యంపై ఎక్కువగా ఆధారపడుతుంది. కాబట్టి మీరు సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ అయితే నిజమైన ఫండమెంటల్స్‌పై పట్టు సాధించమని సత్య నాదెళ్ల సందేశం ఇచ్చారు. కాకపోతే ఏఐతో మనం చేసే పని విధానం మారుతుంది. ఇప్పటివరకు మనం కోడ్ రాశాం. ఏఐతో ఆ అవసరం ఉండకపోవచ్చు. మనమందరం మరింత సాఫ్ట్‌వేర్ ఆర్కిటెక్ట్‌లుగా మారబోతుండవచ్చు అని వివరించారు. ప్రపంచంలో ఎన్ని నూతన సాంకేతికలు వచ్చినా, మనుషులు మాత్రమే చేయగలిగిన రంగాలు ఎన్నో ఉన్నా యి. కాబట్టి నిరుద్యోగులు నిరాశ చెందకుండా మారుతున్న టెక్నాలజీకి అనుగుణంగా కొత్త కొత్త కోర్సులు నేర్చుకుంటే ఏఐ రిప్లేస్ చేయలేని ఉద్యోగాలలో సెటిల్ కావొచ్చు!

# తెలంగాణ ఏర్పాటులో సుష్మా పాత్ర



తెలంగాణ బిల్లు లోక్‌సభలో ఆమోదం పొందడంలో సుష్మా స్వరాజ్ కీలకపాత్ర పోషించారు. ఆమె జన్మదిన సందర్భంగా సుష్మా పాత్ర గురించి ఒక్కసారి మననం చేసుకుందాం. 2014 ఫిబ్రవరి 18వ తేదీ. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటుకు ఆంధ్రప్రదేశ్ పునర్ వ్యవస్థీకరణ బిల్లును లోక్‌సభలో ప్రవేశపెట్టిన రోజు. తెలంగాణ బిల్లుకు సభలో మూడింట రెండొంతుల మెజార్టీ కావాలి. దీనికి ఓటింగ్ కూడా జరపాల్సి ఉంటుంది. దీంతో సెక్రటరీ జనరల్ నిబంధనలు వివరిస్తూ.. సభకు నిరాటంకంగా అంతరాయాలు కలుగుతున్నప్పుడు, అధికార, ప్రతిపక్ష పార్టీలు అంగీకరిస్తే హెడ్ కౌంట్ (ఎంపీలను నిలబెట్టి, లెక్కించడం) సరిపోతుందని చెప్పారు. దీంతో సుష్మా స్వరాజ్ నిర్ణయం కీలకమైంది. ఆమె అంగీకరిస్తేనే స్పీకర్ మీరాకుమార్ ఈ పద్ధతికి ఒప్పుకునేలా కనిపించారు. సుష్మా స్వరాజ్ దానికి అంగీకరించారు. 'మీరు బిల్లు పెట్టండి. నేను లేచి నిలబడి మాట్లాడతాను. తర్వాత హోం మంత్రిని ఒక్కొక్క క్లాజు చదువుకుంటూ వెళ్లమనండి. అలాగే ఓటింగ్ కూడా పెట్టండి' అని సూచించారు. దీనికి అంతా అంగీకరించారు. లోక్‌సభలో తెలంగాణ బిల్లుపై చర్చ సందర్భంగా ప్రతిపక్ష నాయకురాలి హోదాలో సుష్మా స్వరాజ్ ప్రసంగించగా, కాంగ్రెస్ పార్టీ తరపున జైపాల్ రెడ్డి ప్రసంగించారు. బిల్లును ప్రవేశపెట్టిన హోం మంత్రి సుశీల్ కుమార్ షిండేతో కలిపి చర్చలో ప్రసంగించింది మొత్తం ముగ్గురు మాత్రమే. ఈ సందర్భంగా ఆ నాడు తెలంగాణ బిల్లపై సుష్మా స్వరాజ్ ప్రసంగం ఇలా ఉంది. "ధన్యవాదాలు అధ్యక్ష జీ. ఆంధ్రప్రదేశ్ పునర్‌నిర్మాణ బిల్లును ఆమోదం కోసం ఇప్పుడే హోం మంత్రి ప్రవేశపెట్టారు. మా పార్టీ తరపు నుంచి ఆ బిల్లుకు మద్దతు ఇచ్చేందుకు నేను నిలబడ్డాను. ఈ బిల్లుకు మేం మద్దతు ఇవ్వటమే కాదు. ఇది పాసయ్యేలా ఓట్లు కూడా వేస్తాం. ఎందుకంటే ఇది మా విశ్వసనీయతతో ముడిపడిన విషయం. కేంద్ర ప్రభుత్వం తెలంగాణ ఏర్పాటుకు బిల్లును తీసుకొస్తే, బీజేపీ మద్దతు ఇచ్చి దాన్ని ఆమోదించేలా చేస్తుందని పార్లమెంటు బయట, పార్లమెంటు లోపల, తెలంగాణలోను, తెలంగాణ వెలుపల కూడా మేం ఎన్నోసార్లు డిమాండ్ చేశాం. అంతే కాదు, ఒకవేళ కేంద్ర ప్రభుత్వం కనుక బిల్లును తీసుకురాకపోతే, మా ప్రభుత్వం ఏర్పడిన వంద రోజుల్లో తెలంగాణను ఏర్పాటు చేస్తాం అని కూడా హామీ ఇచ్చాం. అధ్యక్ష జీ.. మీరే సాక్షి. మీరు ఇదే స్థానంలో కూర్చున్నారు. నేను ఇక్కడి నుంచే మాట్లాడాను. తెలంగాణ కోసం ఆత్మాహుతి చేసుకుంటున్న పిల్లలకు విజ్ఞప్తి చేస్తూ తెలుగులో చెప్పాను. 'తెలంగాణ కోసం బలిదానం వద్దు. తెలంగాణ చూడటానికి బతకాలి. బతకాలి' అని. ఇప్పుడు ఈ బిల్లు వారి స్వప్నాలను సాకారం చేసేందుకు వచ్చింది. ఇప్పుడు దీన్ని వ్యతిరేకించి ఆ పిల్లల పట్ల విశ్వాస ఘాతుకానికి ఎలా పాల్పడతాం? కాబట్టే, మొత్తం విపక్షాలన్నీ వ్యతిరేకిస్తున్నప్పటికీ మేం నిలబడి ఈ బిల్లుకు మద్దతు ఇస్తున్నాం. ఎందుకంటే తెలంగాణ ఏర్పడాలన్న ఆ పిల్లల స్వప్నం నిజం కావాలని. నేను కొన్ని విషయాలను రికార్డుల్లోకి తీసుకు రావాలను కుంటున్నాను. నా తొలి ఫిర్యాదు కాంగ్రెస్ అధిష్టానంపైన. సోనియా జీ నావైపు చూడటం లేదు. కానీ, ఆమె సభలోనే ఉన్నారు. నా తొలి ఫిర్యాదు మీమీదే సోనియా జీ. తెలంగాణ ఇస్తామని 2004లో మీరు వాగ్దానం చేశారు. 2014 వచ్చింది. మీ ప్రభుత్వం తొలి దఫా (2004–2009)లో ఏమీ చేయలేదు. రెండో దఫా (2009–2014)లో సైతం, 15వ లోక్‌సభ చివరి సమావేశం, చివరి వారంలో మీరు బిల్లును తీసుకొచ్చారు. 21వ తేదీన సమావేశాలు ముగుస్తాయి. ఈరోజు 18. కేవలం మూడు రోజులే మిగిలి ఉన్నాయి. మీరు విషయాన్ని లాగుతూ, లాగుతూ.. ఇక్కడి దాకా తీసుకొచ్చారు. ఎలా తీసుకొచ్చారంటే.. మీ పార్టీ వాళ్లు కూడా దీన్ని అంగీకరించట్లేదు. మీరు మీ పార్టీ వాళ్లనే ఒప్పించలేక పోయారు, మీరు మీ మంత్రులనే ఒప్పించలేక పోయారు, మీరు మీ ముఖ్యమంత్రిని కూడా ఒప్పించలేక పోయారు. అధ్యక్ష జీ, ఏ సభా ఇలాంటి దృశ్యం చూసి ఉండదు. ప్రధానమంత్రి సభలో కూర్చుని ఉన్నారు. ఆయన మంత్రిమండలి లోని సభ్యుడు వెల్‌లో నిలబడ్డారు. కాంగ్రెస్ అధ్యక్షురాలు సభలో కూర్చుని ఉన్నారు. అయినా ఫర్వాలేదంటూ ఆ పార్టీ సభ్యులు వెల్‌లోకి వచ్చి నిలబడ్డారు. ఆ పార్టీ ముఖ్యమంత్రి ధర్నాలో కూర్చున్నారు. ప్రధానమంత్రి క్యాబినెట్‌లో బిల్లును ఆమోదిస్తే.. వాళ్ల ముఖ్యమంత్రి దాన్ని వ్యతిరేకించి వెనక్కి పంపించారు. ఇలాంటి దృశ్యాలను ఈ సభలో చూస్తున్నాం. అధ్యక్ష జీ మేం కూడా మూడు రాష్ట్రాలను ఏర్పాటు చేశాం. అద్వాణీ ఇప్పుడు సభలో లేరు. కానీ, అప్పుడు ఆయన హోం శాఖ మంత్రి. ఆయన హయాంలోనే మూడు రాష్ట్రాలు ఏర్పాటయ్యాయి. ఒక్క రక్తపు చుక్క కూడా చిందలేదు. ఒక్క క్షణం కూడా సభలో అశాంతి లేదు. పూర్తి శాంతి, ఉత్సాహాలతో మూడు రాష్ట్రాల ఏర్పాటు జరిగింది. మూడు రాష్ట్రాలూ ఇప్పుడు అభివృద్ధి పథంలో నడుస్తున్నాయి. ఇప్పుడు పార్టీలన్నీ విడిపోయాయి, సీమాంధ్ర, తెలంగాణ నాయకులు ఒకచోట కూర్చోవడం లేదు, నామా నాగేశ్వరరావు ఉన్నారు. ఆయన్ను నేను శాండ్ విచ్ అంటుంటాను. తెలంగాణ ప్రజలతో కలసి వస్తుంటారు. తెలంగాణను వ్యతిరేకించే వారితో కూడా కలసి వస్తుంటారు. కాంగ్రెస్ పార్టీది కూడా ఇదే పరిస్థితి. జగన్ పార్టీ పరిస్థితి కూడా ఇదే. అన్ని పార్టీలూ విడిపోయాయి." "నేను గర్వంగా చెప్పగలను.. ఇప్పుడు కూడా బీజేపీ సీమాంధ్ర, తెలంగాణ నాయకులు మాత్రం కలసికట్టుగా కూర్చుని, సమస్య పరిష్కారానికి ప్రయత్నిస్తున్నారు. బీజేపీ సీమాంధ్ర నాయకులు, కార్యకర్తలు చెబుతున్నారు.. తెలంగాణ ఏర్పాటు చేయాలి. హైదరాబాద్ కూడా తెలంగాణకే చెందాలి. కానీ, మాకు కూడా న్యాయం చేయండి' అని. న్యాయం కోసం వాళు ఏం కోరుకుంటున్నారు? హైదరాబాద్‌లో రూ.1500 కోట్ల మిగులు ఆదాయం ఉంటే దాంతో తెలంగాణకు మేలు జరుగుతుంది. మరి కోస్తాంధ్ర, రాయలసీమకు జరిగే నష్టాన్ని ఎవరు పూడ్చుతారు? దాన్ని కేంద్ర ప్రభుత్వమే పూడ్చాలి. హోం మంత్రి హామీతో ఇది నెరవేరదు. నిధులు ఇచ్చే ఏర్పాటు చేయండి. వారి నష్టాన్ని పూడ్చే మాట చెప్పండి. మరోమాట వారు చెబుతున్నారు. హైదరాబాద్‌లో 148 సంస్థలు ఉన్నాయి, పదేళ్లపాటు అది సంయుక్త రాజధాని. కానీ, సీమాంధ్రలో ఏర్పాటు కావాల్సిన సంస్థలకు సూత్రప్రాయంగా ప్రణాళికా సంఘం నుంచి అనుమతి ఇవ్వండి. వాటికి టోకెన్ అమౌంట్‌గా కొంత నిధులు ఇవ్వండి. మధ్యంతర బడ్జెట్ రూపంలో వాటిని నిధులు సమకూర్చండి. వారు చెబుతున్న మూడో మాట.. పోలవరం ప్రాజెక్టుకు జాతీయ హోదా అంటున్నారు. దానికోసం మండలాల బదిలీ జరగాల్సి ఉంది. దీనిపై వెంకయ్య నాయుడు సమక్షంలో వారి మధ్య ఒక ఒప్పందం కుదిరింది. ఈ మేరకు జైరామ్ రమేశ్ లేఖ మా వద్ద ఉంది. కానీ, దీన్ని క్యాబినెట్‌లో మార్చేశారు. ఒప్పందం ప్రకారం వాటిని బదిలీ చేయండి. అందుకే అధ్యక్ష జీ.. తెలంగాణ ఏర్పాటు కావాలి. హైదరాబాద్ కూడా తెలంగాణలోనే ఉండాలి. అయితే, సీమాంధ్ర వారికి కూడా న్యాయం జరగాలి. అందుకే ఇవన్నీ బిల్లులో ఉండాలి. ఇది నా కోరిక. ఈ బిల్లులో గవర్నర్‌కు అధికారాలను కట్టబెట్టారు. ఇలాంటి శక్తులు ఇవ్వాలంటే రాజ్యాంగాన్ని మార్చాల్సి ఉంటుంది. సాధారణ బిల్లుతో పాటు రాజ్యాంగ సవరణ బిల్లును కూడా తీసుకొస్తే మేం మద్దతు ఇస్తామని ప్రభుత్వానికి చెప్పాం. లోపాల బిల్లు తీసుకురావొద్దు.. అసలైన బిల్లు తీసుకురండి అని చెప్పాం. ఈ బిల్లు ఆమోదం పొందగానే బయటకు వెళ్లి పాటలు పాడతారు. "కాంగ్రెస్ తెలంగాణ ఇచ్చింది. సోనియా అమ్మ తెలంగాణ ఇచ్చింది" అంటారు. సోనియా అమ్మను గుర్తుంచుకుంటే.. ఈ చిన్నమ్మను కూడా గుర్తుంచుకోండి. తెలంగాణకు మద్దతు ఇస్తామని మా పార్టీ జాతీయ అధ్యక్షుడు రాజ్‌నాథ్ సింగ్ హామీ ఇచ్చారు కాబట్టి, జన చేతన యాత్రలో మా సీనియర్ నాయకుడు అద్వాణీ మాట ఇచ్చారు. కాబట్టి మేం ఈ బిల్లుకు మద్దతు ఇస్తున్నాం. మా విశ్వసనీయత కోసం మద్దతు ఇస్తున్నాం. ఏ రాజకీయ పార్టీకైనా, నాయకుడికైనా విశ్వసనీయతే ముఖ్యం. మనం ఏదైనా చెబితే ఎదుటివాళ్లు దానిపై నమ్మకం ఉంచాలి. అందుకే మేం ఈ బిల్లుకు మద్దతు ఇస్తున్నాం. హోం మంత్రి సమాధానం ఇచ్చేప్పుడు సీమాంధ్రకు న్యాయం చేయాలని నేను చెప్పినవన్నీ ఈ బిల్లులో పెట్టాలని నేను కోరుతున్నాను. అలా సీమాంధ్రులు కూడా సంతోషిస్తారు. ఒకవేళ అలా చేయకుంటే.. రాబోయే ప్రభుత్వం మాదే. మేం న్యాయం చేస్తాం అని నేను ఇక్కడ నిలబడి చెబుతున్నాను. సీమాంధ్రవాళ్లూ.. బాధపడకండి. మీ భద్రతకు మాది పూచీ. ఈ హామీ ఇస్తూ నేను ఈ బిల్లుకు మద్దతు పలుకుతున్నాను. ఈ బిల్లు ఆమోదానికి మద్దతు తెలుపుతున్నాను. ధన్యవాదాలు." బిల్లు ఆమోదం పొందిన తర్వాత పార్లమెంటు భవనంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సుష్మా స్వరాజ్ మాట్లాడుతూ, "బిల్లును సభలో పెట్టాలి. కానీ, అది ఆమోదం పొందకూడదు. దీనికి కారణం బీజేపీనే అని నిందించాలి. బిల్లు పెట్టడం ద్వారా తెలంగాణ వారిని, దాన్ని ఆమోదించకుండా సీమాంధ్ర వారిని సంతృప్తిపర్చాలి'. ఇదే కాంగ్రెస్ ప్లాన్. ఇది మాకు స్పష్టంగా అర్థమయ్యింది. దీంతో సభలో ఆందోళనలు జరుగుతున్నా సరే మేం బిల్లుకు మద్దతు ఇవ్వాలని నిర్ణయించుకున్నాం. అందుకే మేం మా వైఖరిని మార్చుకున్నాం. బిల్లుకు మద్దతు ఇచ్చాం' అని చెప్పారు.

# అణ్వాయుధాలు విశ్వశాంతికి విఘాతమా?



రెండవ ప్రపంచ యుద్ధం తుది ఘట్టంలో జపాన్‌కు చెందిన పారిశ్రామిక హిరోషిమా నగరంపై 06 ఆగస్టు 1945 ఉదయం వేళల్లో అమెరికా ప్రయోగించిన "లిటిల్ బాయ్" అనబడే అణు బాంబుతో ఒక్క క్షణంలో ఆ నగరం స్మశానాల దిబ్బగా మారిపోయింది. ఈ విస్ఫోటన విధ్వంసంలో దాదాపు 1,40,000 మంది మరణించగా, అనేకులు గాయపడడం లేదా రేడియోధార్మిక రేడియేషన్ ప్రభావంతో కొన్ని దశాబ్దాల పాటు నరకం అనుభవించారు. ఇదే క్రమంలో 09 ఆగష్టు 1945 రోజున నాగసాకి నగరంపై "ఫ్యాట్ మ్యాన్" అనబడే మరో అణ్వాయుధం విసరడంతో కూడా వేల మంది మరణించడం లేదా గాయపడడం జరిగింది. ఈ రెండు అణ్వాయుధాల ప్రయోగంతో బేషరతుగా జపాన్ ఓటమిని అంగీకరించి 2వ ప్రపంచ యుద్ధం ముగింపు అయ్యింది. ఈ రెండు అణు బాంబుల ధాటికి 2.26 లక్షల వరకు జపనీయులు మరణించగా, 90,000 భవనాలు నేల మట్టం కావడం, అపార ఆస్తి నష్టం నమోదు అయ్యింది. ప్రపంచ మానవాళి చరిత్రలో అత్యంత విచారక సంఘటనలకు గుర్తుగా ప్రతి ఏట 06 ఆగష్టు రోజున "హిరోషిమా దినం" పాటించడం జరుగుతున్నది. విశ్వ మానవాళి పౌర యుద్ధాల చరిత్రలో తొలిసారి అణ్వాయుధాలు ప్రయోగించడం, దాని తీవ్ర ప్రభావం ప్రపంచ ప్రజలకు అవగతం కావడం జరిగింది. "మాన్‌హట్టన్ ప్రాజెక్టు"లో భాగంగా వాడిన 'లిటిల్ బాయ్' అనబడే యురేనియం గన్–టైప్ అణుబాంబును 06 ఆగష్టు 1945న హిరోషిమాపై వేయడంతో 20,000లకు పైగా సైనికులు, 1,26,000లకు పైగా సాధారణ పౌరులు మరణించారు. బాంబు పేలిన పలు మాసాల తర్వాత అనేక జపనీయులు మరణించడం, లేదా రేడియోధార్మిక విస్ఫోటన వికిరణాలు సోకడంతో పాటు కాలిన బొబ్బలతో అసంఖ్యాకులు దీర్ఘకాలిక సమస్యలతో బాధ పడడం లేదా తుది శ్వాస విడవడం జరిగింది. 09 ఆగష్టు 1945న నాగసాకిపై వేసిన 'ఫ్యాట్ మ్యాన్' అనబడే మరో బాంబుతో 80,000 లకు పైగా ప్రజలు మరణించడం, అనేకులు దీర్ఘకాలిక రోగాలతో సతమతం కావడం కొనసాగింది. హిరోషిమా అణు బాంబు విస్ఫోటనంతో 90 శాతం వరకు నగరం తుడిచిపెట్టుకుపోవడం, మాసాల పాటు రేడియేషన్ ప్రభావం లేదా గాయాలతో అనేకులు మరణించడం/రోగాల బారిన పడడం ఒక చీకటి ఘట్టంగా నిలిచి పోయింది. అణు బాంబు విస్ఫోటనంతో థైరాయిడ్, రొమ్ము క్యాన్సర్, ఊపిరితిత్తుల క్యాన్సర్ లాంటి పలు రకాల ఇతర క్యాన్సర్‌లు సోకడం, దీర్ఘకాలిక అనారోగ్య సమస్యలు ఉత్పన్నం కావడం ఓ చీకటి అధ్యాయంగా నిలుస్తున్నది. గర్భిణి స్త్రీలకు, కడుపులో బిడ్డకు ప్రాణాపాయం కూడా జరుగుతుంది. రేడియేషన్ ప్రభావంతో పిల్లలకు అంగవైకల్యం వంటివి జరగడం కడు విచారకరం. బాంబు పడిన ప్రదేశానికి వందల కిమీ దూరం వరకు గాలి ద్వారా వ్యాపించే విషపూరిత పదార్థాలు చేరడం, నీరు కలుషితం కావడం, ఆహారం విషతుల్యా కావడం, జలచరాలు, పంటలు, భూచరాల శరీరంలోకి కలుషిత పదార్థాలు చేరడం జరిగింది. ప్రపంచ మానవాళి వినాశనానికి కారణంగా నిలుస్తున్న అణ్వాయుధాలు, రసాయన ఆయుధాల వినియోగాన్ని విధిగా నిషేధించడం జరగాలి. అణుశక్తి అపారం. అణుశక్తిని మానవాళి సంక్షేమానికి లేదా విధ్వంసానికి సులభంగా వాడవచ్చు. అణు శక్తిని విద్యుత్తుగా వినియోగించుకోవడం ఓ మంచి మార్గం అని, ఇలాంటి అణు శక్తి మార్పు మానవాళికి వరంగా మారుతుందని మరువరాదు. అణు శక్తిని వినాశనానికి వాడడం వల్ల మానవాళి ఉనికి ప్రమాదంలో పడుతుందని, ఇలాంటి విధ్వంసకర అణు శక్తి శాపంగా మారుతుందని తెలుసుకోవాలి. నేటి ఆధునిక ప్రపంచంలో దాదాపు 12,000 అణ్వాయుధాలు ఉన్నాయని, ఇవి మానవాళి మనుగడకు ప్రశ్నార్థకంగా మారవచ్చని నిపుణులు అంచనా వేస్తున్నారు. అణు నిరాయుధీకరణ, రసాయన ఆయుధాల నిషేధం నేడు తక్షణమే జరగాలి. అణ్వాయుధాలు లేని శాంతియుత ప్రపంచమే మానవాళికి శ్రేయస్సు అని తెలుసుకోవాలి.

## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేష్



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** తలకొండపల్లి మండలం జూలపల్లి గ్రామానికి చెందిన పెద్దూరు బాలమణి అనారోగ్యంతో బాధపడుతు మరణించడం జరిగింది. గ్రామ మాజీ సర్పంచ్ గౌత రెడ్డి విజయ్ కుమార్ రెడ్డి ద్వారా విషయం తెలుసుకున్న ఉప్పల చారిటబుల్ ట్రస్టు చైర్మన్ మాజీ మిషన్ భగీరథ వైస్ చైర్మన్ తలకొండపల్లి మాజీ జెడ్పిటిసి ఉప్పల వెంకటేష్ వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ 3000 మూడువేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ గౌత రెడ్డి విజయ్ కుమార్ రెడ్డి, వెంకటయ్యగౌడ్,గోవర్ధన్,గోపాల్, నాగయ్య, జంగయ్య, మణికంత, శేఖర్, మట్ట బాలకృష్ణ, మల్లేష్, శివ, భాస్కర్, శ్రీను, గ్రామ పెద్దలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం

ట్రస్టు ఛైర్మెన్ ఉప్పల వెంకటేష్



**అగ్నిధారన్యూస్ (కల్వకుర్తి)** తలకొండపల్లి మండలం లింగరావుపల్లి గ్రామానికి చెందిన అండాలమ్మ గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతు హాస్పిటల్ లో చికిత్స పొందడం ఈ విషయం స్థానిక టిఆర్ఎస్ పార్టీ నాయకుల ద్వారా తెలుసుకున్న తెలంగాణ రాష్ట్ర మాజీ మిషన్ భగీరథ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ 5000 రూపాయలు టిఆర్ఎస్ సీనియర్ నాయకులు ఓరుగంటి వెంకట్ రెడ్డి 5,000 రూపాయలు అండాలమ్మ భర్త అంజయ్యకు కొడుకు సందీప్ కు హైదరాబాద్ లో ఉప్పల వెంకటేష్ నివాసంలో 10,000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో, మాజీ జెడ్పిటిసి పద్మ నరసింహ, ఓరుగంటి వెంకటరెడ్డి, వంశీ, మాజీ వార్డ్ మెంబర్ సభ్యుడు మహేష్, విజయ్, కార్తీక్, సందీప్ పాల్గొన్నారు.

## సింగరేణి ఆర్జీవన్ లో కార్మికుల సమస్యలపై సమీక్ష



**అగ్నిధార న్యూస్,(రామగుండం):** ఆర్జి1 ఏరియా పర్సనల్ డిపార్ట్ మెంట్ కు సంబందించిన పలు విషయాల పై సంక్షేమాదికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. మంగళవారం అర్జీ1 జిఎం కార్యాలయంలో నిర్వహించిన ఈ సమావేశానికి పర్సనల్ అధికారులు,సంక్షేమాదికారులు హాజరయ్యారు.ఏరియాలోని గనులు,డిపార్ట్ మెంట్స్ లలో పని చేస్తూ గైర్హాజర్ ఉద్యోగులు,సిఏంపిఎఫ్ నామినేషన్లు పెండిగ్,కారుణ్య నియామక ఉద్యోగాలు టర్మినల్ బెనిఫిట్స్ చెల్లింపులపై తదితర అంశాలపై అన్ని గనుల సంక్షేమాదికారులతో పర్సనల్ మేనేజర్ ముప్పిడి రవీందర్ రెడ్డి సమీక్షించారు.ఆర్జి1 ఏరియాలోని కార్మికులకు సంబందించిన పలు అంశాల పై చర్చించారు.పదవి విరమణ పొందిన ఉద్యోగుల టర్మినల్ బెన్ ఫిట్స్ చెల్లింపు,పెన్షన్ సంబంధిత సమస్యలు ట్రాన్స్ ఫర్,విధులకు గైర్హాహాజరు అవుతున్న కార్మికులకు సంబందించిన కౌన్సిలింగ్ వివరాలు,హాజరు శాతం పెంచుటకు చేపట్టవలసిన ప్రణాలికలు,సి.ఏం.పి.ఎఫ్ నామినేషన్స్,కారుణ్య నియమకాలు,క్వార్టర్ అలాట్ మెంట్,కోర్ట్ కేసుల వివరాలు,బదిలీలకు సంబందించిన అర్జీ.1 లోని ఇతర పర్సనల్ డిపార్ట్ మెంట్ కు సంబందించిన,ఉద్యోగులకు సంక్షేమ సదుపాయాలు,బెన్ ఫిట్స్ పై చర్చించారు.ఈ సమావేశంలో డివై పి.యం వేణు,సీనియర్ పి.ఓలు శ్రావణ్ కుమార్,హనుమంత రావు,ఫిరోజ్ ఖాన్,సంక్షేమ అధికారులు రవీంధర్,గణేశ్,నాగరాజు,శ్రీనివాస్,సాయి నిహాల్ పాల్గొన్నారు.



**అగ్నిధారన్యూస్ (కల్వకుర్తి)** బి. సి లకు 42 శాతం రిజర్వేషన్ లకోసం ఢిల్లీలో జరిగే ధర్నా లో పాల్గొనటానికి బయలుదేరిన రాష్ట్ర మంత్రులు పొన్నం ప్రభాకర్ గౌడ్ , సీతక్క, ఎమ్మెల్యే కసి రెడ్డి నారాయణరెడ్డి తో కలిసి ఢిల్లీ బయలుదేరిన నాగర్ కర్నూల్ జిల్లా వెల్దండ మండల కాంగ్రెసు పార్టీ సీనియర్ నాయకుడు మండల సింగిల్ విండో డైరెక్టర్ మట్ట వెంకటయ్య గౌడ్, కాంగ్రెస్ నాయకులు తది తరులు..

## పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి పెట్టాలి

సమావేశంలో ఎంపీడీవో వెంకట రాములు



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** కల్వకుర్తి మండలంలోని ఎంపీడీవో కార్యాలయం లోనీ పంచాయతీ కార్యదర్శులతో ప్రత్యేక సమావేశం నిర్వహించిన ఎంపీడీవో వెంకట రాములు ఈ సందర్భంగా కార్యదర్శుల సమావేశంలో మాట్లాడుతూ, గ్రామాలలో పారిశుధ్యం పై ఈ క్రింది అంశాలను చర్చించడం జరిగింది. గ్రామ పంచాయతీల వారీగా నేషనల్ పంచాయతీ అవార్డ్స్ తయారు చేయవలసిందిగా ఆదేశించగలరు అని ఆయన అన్నారు, గ్రామ పంచాయతీల వారీగా వార్డుల వారీగా మార్జింగ్ స్టేట్మెంట్లు తయారు చేయాలి అని అదేవిధంగా గ్రామపంచాయతీ స్థాయిలో పారిశుధ్య కార్యక్రమాల యందు ప్రత్యేక శ్రద్ధ వహించాలి.గ్రామ పంచాయతీలో వను మహొత్సవము కార్యక్రమాన్ని పూర్తిచేయాలి కార్యదర్శిలు ప్రత్యేక దృష్టి పెట్టాలి అని ఈ సమావేశంలో కార్యదర్శులకు సూచించిన ఎంపీడీవోవెంకటరావు. ఈకార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు లింగం రమేష్ , తది తరులు పాల్గొన్నారు.

## ఇష్టారాజ్యంగా మిషన్ భగీరథ పైప్ లైన్ తవ్వకాలు



**అగ్నిధారన్యూస్ (కల్వకుర్తి)**కల్వకుర్తి పట్టణంలోని వివిధ కాలనీలలో మిషన్ భగీరథ పైప్ లైన్లు ఎలాంటి అనుమతులు లేకుండా విచ్చల విడిగా తమ సొంత ప్లాట్ లలో గోతులు తీయడం జరిగింది అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు.కాలనీ వాసులు స్థానిక మున్సిపాల్టీ కమిషనర్ మహ్మద్ షేక్ నీ వివరణ కోరగా ప్రజలకు సమాధానం చెప్పకుండా దురుసుగా మాట్లాడాలని ఆరోపించారు. మన అధికారులు స్పందించి చర్యలు చేపట్టాలని ఈ సందర్భంగా కాలనీ వాసులు ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

## డిల్లీకి బయలుదేరిన కాంగ్రెస్ నాయకులు



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** ఆగష్టు 5, 6, 7 తారీఖులల్లో జరుగుతున్న బీసీ ఉద్యమానికి ఢిల్లీకి బయలుదేరిన అనంతరం ఎఐసిసి ప్రధాన కార్యదర్శి చల్లా వంశీ చందర్ రెడ్డి నీ ఆయన నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసిన కల్వకుర్తి నియోజక వర్గ బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు యట నరసింహ, శ్రీనివాస్ గౌడ్,ఆమనగల్ మాజీ మార్కెట్ వైస్ చైర్మన్ గుర్రం కేశవులు,తది తరులు పాల్గొన్నారు.

## జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు



**అగ్నిధారన్యూస్ (కల్వకుర్తి)** వెల్దండ మండల కేంద్రంలో మండల యువజన కాంగ్రెస్ పార్టీ నాయకుడు హరికిషన్ నాయక్, జన్మదిన సందర్భంగా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కేక్ కటింగ్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మోతిలాల్ నాయక్, అనంతరం జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ శాలువాతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో, కిసాన్ సెల్ నాయకుడు పర్వత రెడ్డి, ఎస్టీ సెల్ జిల్లా నాయకులు శంకర్ నాయక్, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు భరత్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మంథని ఎంపీఓగా వెన్నపురెడ్డి అనిల్ రెడ్డి

– జూలపల్లి మండలం నుండి మంథనికి బదిలీ



**అగ్నిధార న్యూస్ మంథని :** మంథని ఎంపీవోగా వెన్నపురెడ్డి అనిల్ రెడ్డి బాధ్యతలు స్వీకరించారు. జూలపల్లి మండలం నుంచి అనిల్ రెడ్డి మంథనికి బదిలీ అయి మంథని మండలం మండల పంచాయతీ అధికారి గా విధులలో చేరారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...మంథని మండల అభివృద్ధికి మండల ప్రజలు, ప్రజాప్రతినిధులు, పంచాయతీ కార్యదర్శులు, అధికారులు సహకరించాలని కోరారు.

## నాగారంలో 20 ట్రాక్టర్ల ఇసుక డంపు స్వాధీనం

– గోదావరి నది నుంచి హైవే రోడ్డు సమీపంలో డంప్

– రెవెన్యూ అధికారులకు అప్పగించిన ఎస్సై రమేష్



**అగ్నిధార న్యూస్ మంథని :** మంథని మండలంలోని నాగారంలో గ్రామ సమీపంలో 20 ట్రాక్టర్ల ఇసుక డంపు స్వాధీనం చేసుకున్నట్లు మంథని ఎస్సై దేగ రమేష్ తెలిపారు.గోదావరి నది నుంచి నేషనల్ హైవే రోడ్డు సమీపంలో ఇసుక డంప్ ఉన్నట్లు సమాచారం రావడంతో మంగళవారం ఎస్సై రమేష్ తన సిబ్బందితో అక్కడికి వెళ్లారు.నూతనంగా నిర్మిస్తున్న నేషనల్ హైవే సమీపంలో 20 ట్రాక్టర్ల ఇసుక డంపు ఉండడంతో డంపును స్వాధీనం చేసుకొని రెవెన్యూ అధికారులకు అప్పగించారు. మండలంలో అక్రమంగా ఇసుక తరలింపుకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని ఎస్సై హెచ్చరించారు.

## గట్టయ్య కి ఆర్థిక సహాయం అందించిన (రిటైర్డ్ ఉద్యోగి) కార్యకర్త



**అగ్నిధార న్యూస్ రామగిరి :** సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటియుసి) మాజీ అధ్యక్షులు వై.గట్టయ్య కు ఆర్జీ త్రీ ఏరియా లో పని చేసి పదవి విరమణ చెందిన ఏఐటియుసి కార్యకర్త ఒకరు ఏఐటియుసి ఉప ప్రధాన కార్యదర్శి వై.వి.రావు ద్వారా పది వేల రూపాయలు ఆరోగ్యం బాగా లేనందున హాస్పిటల్ ఖర్చుల కోసం మంగళవారం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా గట్టయ్య తనకు ఆర్థిక సహాయం చేసిన కార్యకర్తకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏఐటియుసి ఆర్జీ వన్ బ్రాంచి కార్యదర్శి ఆరెల్లి పోషం, బ్రాంచి ఉపాధ్యక్షులు మాదన మహేష్, సిపిఐ రామగిరి మండల కార్యదర్శి జూపాక రాంచందర్, ఏఐటియుసి ఆర్జీ త్రీ నాయకులు మొండయ్య తో పాటు ఏఐటియుసి ఆర్జీ వన్ బ్రాంచి ఆఫీస్ కార్యదర్శి తొడుపునూరి రమేశ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల అభివృద్ధికి బిజెపి పెద్దపీట

– పలు గ్రామాలలో కరపత్రాల పంపిణీలో ఎనుగుల అనిల్



**అగ్నిదార న్యూస్ శంకరపట్నం :** గ్రామాల అభివృద్ధికి మొదటి నుండి బిజెపి పెద్దపీట వేస్తుందని బిజెపి మండల అధ్యక్షుడు ఎనుగుల అనిల్ అన్నారు.మండలంలోని పలు గ్రామాలలో బిజెపి కరపత్రాల పంపిణీలో భాగంగా ఆయన మాట్లాడుతూ....తెలంగాణలో మార్పు పేరుతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ, గత బిఆర్ఎస్ మాదిరిగానే ప్రజలకు శఠగోపం పెడుతూ అవినీతిలో కూరుకుపోయిందని సంక్షేమ పథకాల పేరుతో ప్రజలను ఆగం చేస్తూ కాంగ్రెస్ నాయకులు రాజభోగాలను అనుభవిస్తున్నారని పేర్కొన్నారు.ఈ సందర్భంగా ముత్తారం, మెట్పల్లి, కాచాపూర్, ధర్మారం, కన్నాపూర్, ఆముదాల పల్లి, గద్దపాక, లింగాపూర్, చింతలపల్లి, కొత్తగట్టు, గొల్లపెల్లి తదితర గ్రామాలలో బిజెపి నాయకులతో కలిసి ఇంటింటికి వెళ్లి కరపత్రాలు పంపిణీ చేసి ప్రజలకు కేంద్ర ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో బిజేపి జిల్లా ప్రధాన కార్యదర్శి మాడ వెంకట్ రెడ్డి, బిజెపి జిల్లా అధికార ప్రతినిధి అలివేలు సమ్మిరెడ్డి, నాయకులు జంగ జైపాల్, కనకం సాగర్, ఇనకొండ రాజిరెడ్డి, సుదగోని శ్రీనివాస్, అనిల్, రెడ్డి శ్రీనివాస్ లతో పాటు ఆయా గ్రామాల బూత్ అధ్యక్షులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే సహకారంతో ముఖ్య మంత్రి సహాయ నిధి చెక్కు అందజేత

మార్కెట్ డైరెక్టర్ కేశమల్ల కృష్ణ



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)**వెల్దండ మండలంలోని పెద్దాపూర్ గ్రామానికి చెందిన కాగుల చంద్రశేఖర్ తండ్రి జంగయ్య, కు ముఖ్య మంత్రి సహాయ నిధి కింద మంజూరు అయిన 60,000 వేల రూపాయల చెక్కును ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సహకారంతో వారి కుటుంబ సభ్యులకు అందజేసిన మార్కెట్ డైరెక్టర్ కేశమల్ల శేఖర్, ఈ కార్యక్రమంలో లక్ష్మారెడ్డి మాడ్గుల వెంకటయ్య, శివధనుసు, సైదులు, కాటిక రాములు, కొప్పు కృష్ణయ్య, కాగుల మల్లేష్, ఆనందం,విజేందర్ రెడ్డి, పాపయ్య,కాగుల అంజి, అనిల్, సుధాకర్,అజార్, మహేష్, ప్రశాంత్, అరుణ్, బన్నీ తదితరులు పాల్గొన్నారు

# రేవంత్ రెడ్డి అబద్ధపు హామీలతో తెలంగాణ ప్రజలు మోసపోయారు

**కల్వకుర్తి మాజీ శాసనసభ్యులు జైపాల్ యాదవ్**



**అగ్ని ధార న్యూస్ ( కల్వకుర్తి)** తెలంగాణలో అధికారం చేజించుకోవడమే లక్ష్యంగా పెట్టుకున్న కాంగ్రెస్ పార్టీ అబద్ధపు ప్రచారాలు, దొంగ హామీలు ఇచ్చి తెలంగాణ ప్రజలను మోసం చేశారని కల్వకుర్తి మాజీ శాసనసభ్యులు జైపాల్ యాదవ్, కడ్తాల్ మాజీ జెడ్పిటిసి, లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు జర్పుల దశరథ్ నాయక్ మండిపడ్డారు. మంగళవారం, కడ్తాల్ మండల కేంద్రంలో దశరథ్ నాయక్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన సమావేశంలో పలు పార్టీలకు చెందిన పలువురు సీనియర్ నాయకులకు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారిని మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారి పేర్లు గుర్క శ్రీకాంత్ యాదవ్ బాలకృష్ణ మధు మహేష్ గణేష్ లింగం సురేష్ రమేష్ మహేష్ రేవల్లి మల్లేష్ రేవల్లి మధు శ్రీరాములు వంశీ శ్రీకాంత్ ధనంజయ్ ఆంజనేయులు నాగరాజు మహేష్ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,అధికారం దక్కించుకోవడానికి ఆచరణకు సాధ్యం కానీ హామీలు ఇచ్చిన కాంగ్రెస్ డైవర్షన్ పాలిటిక్స్ తో పబ్బం గడుపుతుందని అన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో ప్రజలు కాంగ్రెస్ పార్టీకి తగిన గుణపాఠం చెప్పడానికి సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. బీఆర్ఎస్ పార్టీ అమలు చేసిన పథకాలు దేశానికి ఆదర్శమైతే, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఆ పథకాలను తుంగలో తొక్కేసిందని మండిపడ్డారు. కెసిఆర్ తెలంగాణను అభివృద్ధి చేసిన తీరుపట్ల ఆకర్షితులై పలువురు బీఆర్ఎస్ పార్టీలో చేరడం చూస్తుంటే రానున్న స్థానిక ఎన్నికల్లో విజయం సాధించినట్లే అని తెలిపారు. ఈ కార్యక్రమంలో, మాజీ సర్పంచ్ లక్ష్మీ నరసింహారెడ్డి, కృష్ణయ్య, గ్రామ కమిటీ అధ్యక్షుడు రామకృష్ణ, ప్రవీణ్ కుమార్, నాయకులు సుదర్శన్ రెడ్డి శ్రీశైలం యాదవ్ శివ యాదవ్ నరసింహ జైపాల్ రెడ్డి రమేష్ రాములు వెంకటేష్ శ్రీకాంత్ చరణ్ బిక్షపతి మహేష్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఖని ప్రభుత్వ డిగ్రీ కళాశాల, లో టీఎస్ కే సి ఆధ్వర్యంలో రోబోటిక్స్ పై శిక్షణ






**అగ్నిధారన్యూస్ గోదావరిఖని** సోహం అకాడమీ సౌజన్యంతో, పెద్దపల్లి జిల్లాలోని గోదావరిఖని గవర్నమెంట్ డిగ్రీ కాలేజ్, పెద్దపల్లి గవర్నమెంట్ డిగ్రీ కళాశాల, మంథని గవర్నమెంట్ డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో రోబోటిక్స్ శిక్షణా శిబిరం నిర్వహించారు, ఈ కార్యాషాలను ఉద్దేశించి కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ జై కిషన్ ఓజా మరియు పెద్దపల్లి గవర్నమెంట్ డిగ్రీ కళాశాల విభాగాధిపతి ఎంఏ శుకూర్ ఈ కార్యశాలను ఉద్దేశించి మాట్లాడుతూ... ఇలాంటి కార్యాశాలను నిర్వహించడం ద్వారా విద్యార్థులు పాఠ్యపుస్తకాల్లోని జ్ఞాన సమర్జననే కాకుండా దాని వినియోగ, విశ్లేషణ అన్వయ సమర్థ్యాలను పరిపూర్ణంగా పెంపొందించుకోగలుగుతారని పేర్కొన్నారు.విద్యార్థులకు రోబోటిక్స్ ప్రాథమిక సూత్రాలు, హార్డ్వేర్ అంశాలు, ప్రాజెక్ట్ డిజైన్ మరియు నిర్మాణం వంటి కీలక అంశాల్లో శిక్షణ ఇవ్వబడింది. ఈ శిక్షణను సోహం అకాడమీ శిక్షకులు సంతోష్ శిక్షణ నిమిత్తం పూర్తిస్థాయి వివరణను పిల్లలకు అందించారు. ఈ కార్యక్రమంలో జి డి సి గోదావరిఖని మంథని, పెద్దపల్లి,విద్యార్థులు 100 మంది విద్యార్థులుఈ శిక్షణలో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించడంలో విద్యార్థులు తమ అభ్యాసాన్ని బలోపేతం చేసుకుంటూనే, భవిష్యత్తులో పాఠశాల విద్యార్థులకు సాంకేతిక విజ్ఞానం అందించేందుకు వేదికగా మారే దిశగా అభివృద్ధి చెందుతున్నారని, రాబోయే ఆగస్టు 7, 2025న, సోహం అకాడమీ పెద్దపల్లి జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో రోబోటిక్స్ వర్క్‌షాప్‌లను నిర్వహించనుందిఅని. శిక్షణ పొందిన జిడిసిగోదావరిఖని, మంథని,పెద్దపల్లి విద్యార్థులు తాము నేర్చుకున్న రోబోటిక్స్ పరిజ్ఞానాన్ని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు బోధించనున్నారని కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ జై కిషన్ ఓజా,టి ఎస్ కే సి కోఆర్డినేటర్ డాక్టర్ జి సుబ్బారావు,టి ఎస్ కే సి మెంటర్ పి ఉషారాణిఈ సందర్భంగా తెలిపారు.

## 63 పనులు వేగవంతం చేయాలి

**కేంద్ర మంత్రి గడ్కరీని కలిసి విజ్ఞప్తి చేసిన మంత్రి వివేక్, ఎంపీ వంశీకృష్ణ.**



**అగ్నిధారన్యూస్ పెద్దపల్లి జిల్లా** న్యూఢిల్లీలో మంగళ వారం కేంద్ర రవాణా మంత్రి నితిన్ గడ్కరీ నికలిసి, తెలం గాణలోని ప్రధాన రహదారి ప్రాజెక్టులపై మాట్లాడారు. ము ఖ్యంగా జోడువాగు రహదారి అభివృద్ధిపనులు తారసపడు తుండటం, అలాగే ఎన్ హెచ్-63 రహదారి నిర్మాణం పను లు ఏడాది దాటినా ఇంకా డి పి ఆర్‌దశలోనే ఉండిపోవడం వల్ల ప్రజలకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ప్రాంత అభివృద్ధి కార్యకలాపాలు నెమ్మదించిపోతున్నాయ్ అని నాయకులు వివరించారు.ఈ అంశాలపైగడ్కరీసానుకూ లంగా స్పందిస్తూడి పి ఆర్ ఆమోదంపనుల మొదలు మీద తాను స్వయంగా పర్యవేక్షిస్తానని హామీ ఇచ్చారు.జోడువాగు రోడ్, ఎన్ హెచ్-63 ప్రాజెక్టుల వలన మన తెలంగాణకి మంచి కనెక్టివిటీ, అభివృద్ధి వస్తది. గడ్కరీ సహకారానికి ధన్యవాదాలుఅని మంత్రి వివేక్ అన్నారు.ప్రజల బాగు కోసం మనం కట్టుబడి ఉన్నాం. పనులు నేలమీద మొదలయ్యేంత వరకూ పట్టువదలంఅని ఎంపీ వంశీకృష్ణచెప్పారు.

## పదేళ్ల పాలనలో విధ్వంసం....

**బిఆర్ఎస్ నేతలకు సవాల్ విసిరినమంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్**



**అగ్నిధారన్యూస్ గోదావరి ఖని** గోదావరిఖని తిలక్ నగర్ సెంటర్ సమీపంలోని కాంగ్రెస్ పార్టీ 44వ డివిజన్ తాజా మాజీ కార్పొరేటర్ ఎండీ ముస్తఫా నివాసంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో తెలంగాణ రాష్ట్రఎస్సీ ఎస్టీ మైనారిటీ వికలాంగుల సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పాల్గొని బీఆర్ఎస్ పార్టీ నాయకులపై తీవ్ర విమర్శలు గుప్పించారు. మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ. నిన్నటి రోజున కన్నెపల్లి పంప్ హౌజ్ వద్ద బీఆర్ఎస్ నేతలు మళ్లీ పాత డ్రామాలను ఆడే ప్రయత్నం చేస్తున్నారు.పదేళ్ల పాటు అధికారంలో ఉండి, కాళేశ్వరం ప్రాజెక్ట్ పేరుతో లక్షల కోట్ల రూపాయల అవినీతికి పాల్పడ్డవారు నేడు మళ్లీ ప్రజలను మోసం చేయాలని చూస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రాజెక్ట్‌లో ఏర్పడిన అనేక లోపాలను దేశస్థాయిలో నిపుణులైన ఎన్ డి ఎస్ ఏ అధికారంలో ఉన్నప్పుడే ప్రాజెక్ట్ పనితీరు నేరుగా ప్రశ్నార్థకమై నీటిని తప్పించడమే దీనికి నిదర్శనమని వివరించారు. జస్టిస్ పీసీ ఘోష్ ఇచ్చిన నివేదిక ప్రకారం ప్రత్యేక అసెంబ్లీ ఏర్పాటు చేసి బీఆర్ఎస్ అవినీతి ప్రజలకు బహిర్గతంచేస్తామని అంతేకాకుండ "ఉమ్మడి కరీంనగర్, ఆదిలాబాద్ జిల్లాల్లో కాళేశ్వరం ప్రాజెక్ట్ ద్వారా రైతులకు ఏ మేర సాగునీరు ఇచ్చారో బీఆర్ఎస్ నేతలు ఖచ్చితంగా చెప్పగలరా?" అంటూ బీఆర్ఎస్ పార్టీకి సవాల్ విసిరారు.కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో రైతుల సంక్షేమానికి పెద్దపీట వేస్తోందనీ,కేవలం 9 రోజుల్లో 9,000 కోట్లు రైతు భరోసా పథకంగా పంపిణీ, రెండు లక్షల రైతులకు రుణమాఫీ, మద్దతు ధరతో పాడి ధాన్యం కొనుగోలు, సన్నల కోసం ప్రతి క్వింటాల్‌కు రూ.500 బోనస్, ఇలా అనేక పథకాలు అమలు చేశామని తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కాల్వ లింగస్వామి,మాజీ ఫ్లోర్ లీడర్ మహంకాళి స్వామి, పీసీసీ సెక్రటరీ పెద్దెల్లి ప్రకాష్,పట్టణ అధ్యక్షుడుతిప్పారపుశ్రీనివాస్, బీసీ సెల్అధ్యక్షుడు గట్ల రమేష్,నాయకులు బొమ్మక రాజేష్ సింహాచలం, పెద్దపల్లి జిల్లా సోషల్ మీడియా కోఆర్డినేటర్ ధూళికట్ట సతీష్, నాయకులు మంద రమేష్,డేవిడ్,నర్సోజీ, మట్ట శివ ఓంకార్,సాజిద్ తదితరులు పాల్గొన్నారు.

## చేనేత వస్త్రాలను నేసేది పద్మశాలీయులే



**అగ్నిధార న్యూస్,(రామగుండం):** మగ్గంపై చేనేత వస్త్రాలను నేచేది పద్మశాలియులే అని పద్మశాలీ మగ్గంతో చేనేత వస్త్రాలు తయారీదారులు పేర్కొన్నారు.మంగళవారం మార్కండేయ కాలనీలోని పద్మశాలి సేవా సంఘం కమ్యూనిటీ హాల్ భవనంలో చేనేత మగ్గం తయారీ ఏర్పాట్లు చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల 9న రాఖీ పౌర్ణమి సందర్భంగా పద్మశాలి సేవా సంఘం ఆధ్వర్యంలో చేనేత మగ్గం అల్లికలతో పద్మశాలి చరిత్రపై ఇప్పటి తరానికి తెలుపడానికి రథయాత్ర చేపట్టినట్లు పేర్కొన్నారు.గతంలో పద్మం దారాలను తీసి వస్త్రాలను తయారు చేసిన చరిత్ర ఈ మగ్గానికి ఉందని గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో చేనేత మగ్గం నిర్మాణ కర్తలు,మగ్గం తయారీ పద్మశాలీ నేతన్నలు బండి రాజన్న,తాటికొండ రాజమౌళి వాసాల నంబయ్య,గూడెల్లి వెంకటి పరికిపండ్ల రామస్వామి,పద్మశాలి సేవా సంఘం అధ్యక్ష కార్యదర్శులు బండారి రాజమల్లు,బూర్ల దామోదర్,పోపా అధ్యక్ష కార్యదర్శులు వడ్డేపల్లి దినేష్ ఆర్ఎస్ మూర్తి పాల్గొన్నారు.

## విద్యుత్ సమస్యలు తలెత్తకుండా చూడాలి

**విద్యుత్ శాఖ ఏఈ అశోక్ ను కలిసిన కాంగ్రెస్ పార్టీ మండల పార్టీ అధ్యక్షులు అన్వర్**



**అగ్నిధార న్యూస్ కమాన్ పూర్** కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా ప్రభుత్వమని.. ప్రజా ప్రభుత్వం లో మండలంలో విద్యుత్ సమస్యలు తలెత్తకుండా చూడాలని కాంగ్రెస్ పార్టీ కమాన్ పూర్ మండల అధ్యక్షులు సయ్యద్ అన్వర్ విద్యుత్ శాఖ ఏఈ అశోక్ ను కోరారు. పెద్దపల్లి జిల్లా కమాన్ పూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా ఇటీవల నూతనంగా నియమితులైన సయ్యద్ అన్వర్ మంగళవారం విద్యుత్ శాఖ ఏఈ ని ఆయన మర్యాదపూర్వకంగా కలిశారు. రైతుల, గృహ వినియోగదారుల సమస్యలపై తక్షణమే స్పందించి వాటి పరిష్కారానికి కృషి చేయాలని వారికి సూచించారు. ఆయన వెంట కాంగ్రెస్ నాయకులు మల్యాల తిరుపతి, ముత్యాల దామోదర్, బొల్లపల్లి శంకర్ గౌడ్, సయ్యద్ ఇక్బాల్, కిషన్ రెడ్డి, గడ్డం బాపు, అణవేన లక్ష్మీరాజ్యం, జంగిలి కుమార్, నవునూరి నర్సాగౌడ్ తదితరులు ఉన్నారు.

## వైబావంగ ఆధివరహ స్వామి జయంతి వేడుకలు ప్రారంభం:



**అగ్నిధార న్యూస్ కమాన్ పూర్ కమాన్ పూర్ :** మండల కేంద్రంలోని ఆదిపరాహస్వామి క్షేత్రంలో ఆదివారం జయంతి ఉత్సవాలు ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా గోపూజ కార్యక్రమం తో పాటు ఆలయం ఆవరణలోని కళ్యాణ మండపంలో హెూమం నిర్వహించారు. స్వామి వారికి అభిషేక కార్యక్రమం నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదరణ అందజేశారు. అనంతరం భక్తులకు అన్నదానం నిర్వహించారు...

## బీజేపీ ఇంటింటి మహాసం పర్క్ కార్యక్రమం



**అగ్నిధార న్యూస్ వనపర్తి జిల్లా:** పెద్దగూడెం గ్రామంలో బీజేపీ మహాసంపర్క్ అభియాన్ కార్యక్రమం రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రామచంద్రరావు ఆదేశాల మేరకు మండల అధ్యక్షుడు వెంకటేష్ అధ్యక్షతన, మండల కోశాధికారి కొ్ట్ర రాజేష్ ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన స్థానిక సంస్థల ఎన్నికల జిల్లా కన్వీనర్ మెంటే పల్లి పురుషోత్తం రెడ్డి మాట్లాడుతూ ప్రధాని మోదీ పాలనలో ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడ్డాయని, పక్కా ఇళ్లు, ఉచిత గ్యాస్ కనెక్షన్లు, ముద్రా రుణాలు, స్వచ్ఛ భారత్ వంటి పథకాలతో గ్రామాల అభివృద్ధి జరుగుతోందని తెలిపారు. రైతు, మత్స్య, పాడి పరిశ్రమలకు మద్దతుగా సింగిల్ విండో వ్యవస్థల ద్వారా రుణాల శాతం పెరిగిందని తెలిపారు.కాంగ్రెస్-ప్రభుత్వాల వైఫల్యాలను ఎత్తిచూపుతూ, స్థానిక సంస్థల ఎన్నికలు జరగక కేంద్ర నిధులు నిలిచిపోయాయని, ప్రజలు బీజేపీకి మద్దతు ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నారని వెల్లడించారు. కార్యక్రమంలో బండారు కుమారస్వామి, నాగరాజు, కేశవులు, బాలకృష్ణ, కార్తీక్, గణేష్ తదితర నాయకులు పాల్గొన్నారు.

అగ్నిధార

# వనపర్తి విద్యార్థికి అరుదైన గౌరవం గవర్నర్ చేతులమీదుగా 6 బంగారు పతకాలు

**అగ్నిధార న్యూస్ వనపర్తి జిల్లా:** ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయంలో మంగళవారం జరిగిన 55వ వార్షిక పట్టాభిషేకోత్సవ కార్యక్రమం (కాన్వొకేషన్) ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ సందర్భంగా వనపర్తి పట్టణానికి చెందిన విద్యార్థిని జి. భార్గవి చారి తెలంగాణ గవర్నర్ శ్రీ జిష్ణు దేవ్ వర్మ చేతులమీదుగా ఏకంగా 6 గోల్డ్ మెడల్స్ అందుకోవడం విశేషం. జి. యాదగిరి చారి, విజయ హైమావతి దంపతుల కుమార్తె అయిన భార్గవి చారి, యూనివర్సిటీ స్థాయిలో ఓవరాల్ క్యాటగిరిలో 4 బంగారు పతకాలు, అలాగే ఫామ్ మిషనరీ, ఫుడ్ ప్రాసెసింగ్ విభాగాల్లో మరో 2 బంగారు పతకాలు అందుకుంది. ఈ సందర్భంగా గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ మాట్లాడుతూ, "రైతు అంటే దేశానికి వెన్నెముక, వ్యవసాయం అంటే దేశానికి గుండె" అని పేర్కొన్నారు. వ్యవసాయ రంగంలో నూతన ఆవిష్కరణలు, పరిశోధనలు చేయగలిగితే దేశాభివృద్ధికి మరింత తోడ్పాటు లభిస్తుందని విద్యార్థులకు సూచించారు. అలాగే, పప్పులు, చెరుకు, గోధుమ వంటి పంటల ఉత్పత్తిలో భారత్ ప్రపంచస్థాయిలో ఉన్నదని, ఆహార భద్రతలో గొప్ప విజయాలు సాధించిందని గుర్తు చేశారు. విద్యార్థులు డిజిటల్ వ్యవసాయం, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, రోబోటిక్స్, వంటి ఆధునిక సాంకేతికతను వినియోగించి రైతులకు సహాయం చేయాలని ఆకాంక్షించారు. ఏజీ హబ్, ర్యా వంటి కార్యక్రమాల ద్వారా గ్రామీణ వ్యవసాయాన్ని నూతన దిశగా తీసుకెళ్లాలన్నారు. ఈ



సంవత్సరం గ్రీన్ రెవల్యూషన్ తండ్రి డాక్టర్ ఎం.ఎస్. స్వామినాథన్ శత జయంతి సంవత్సరం కావడం విశేషమైందని, ఈ సందర్భంలో పట్టభద్రులందరికి శుభాకాంక్షలు తెలిపారు. భార్గవి చారి ఒకే సంవత్సరం 6 గోల్డ్ మెడల్స్ సాధించడాన్ని ప్రత్యేకంగా అభినందించారు. ఈ ఘనత వెనుక ఉన్న తల్లిదండ్రులకు కూడా గవర్నర్ ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ కాన్వొకేషన్‌లో ఐసిఆర్ ఏ డైరెక్టర్ జనరల్ డాక్టర్ మంగిలాల్ జాట్, వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ అల్దాస్ జానయ్య, ఇతర యూనివర్సిటీ అధికారులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# భవిష్యత్ అంతా బిజెపిదే

యూరియా కొరత కుట్ర కేంద్రంపై నెట్టే ప్రయత్నం.
రైతులను మోసం చేశారు.
-6లక్షల మెట్రిక్ టన్నులు పంపిన కేంద్రం..
-సంక్షేమ పథకాల అమలులో రాష్ట్ర ప్రభుత్వం విఫలం..
-భవిశ్యత్ తెలంగాణా అంతా బిజెపిదే..
-కాషాయ కండువా కప్పుకున్న నల్లా మనోహరరెడ్డి..
-బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు..





**అగ్నిధార న్యూస్ పెద్దపల్లి జిల్లా** పెద్దపల్లి జిల్లాకేంద్రంలో బిజెపి జిల్లా విస్తృతస్థాయి కార్యకర్తల సమావేశం బిజెపి జిల్లా అధ్యక్షుడు కర్రె సంజీవరెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. కాంగ్రెస్ పాలనలో తెలంగాణా మహిళ లోకం యువత, ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని, రేవంత్ సర్కారుపై తిరుగుబాటు తప్పదని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు నారపరాజు రామచంద్రారావు ఆరోపించారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు రామచంద్ర రావు మాట్లాడుతూ, రాష్ట్ర రైతంగానికి సరిపడ 6లక్షల మెట్రిక్ టన్నుల యూరియాను తెలంగాణాకు సరఫరా చేసిందని తెలిపారు. అయినా రైతులు యూరియాకోసం పడిగాపులు పడటమేంటని ప్రశ్నించారు. రాష్ట్రంలో యూరియా కృత్రిమ కొరత సృష్టించి కేంద్ర ప్రభుత్వాన్ని అపఖ్యాతిపాలు చేసే కుట్రలకు కాంగ్రెస్ పార్టీ తెరలేపిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. యూరియా, డి ఏ పి ఎరువులను బ్లాక్ మార్కెటుకు తరలించి రైతులను నట్టేట ముంచుతున్నారని వేయబడ్డారు.

**పెద్దపల్లి అభివృద్ధికి రూ.20వేల కోట్లు..**

అన్ని రాష్ట్రాల అభివృద్ధికి బిజెపి ప్రభుత్వం కట్టుబడి ఉందని, దీనిలో భాగంగా 11 సంవత్సరాల తెలంగాణ రాష్ట్రానికి ఇప్పటివరకు 12 లక్షల కోట్ల రూపాయలు అభివృద్ధి పనులకు ఇచ్చామన్నారు. పెద్దపల్లి జిల్లా అభివృద్ధికి ఇప్పటికీ రూ.20వేలకోట్లు కేటాయించిందని రామచంద్రారావు తెలిపారు. ఎంటిపిసి సోలార్ ప్రాజెక్టు, ఎరువుల కర్మాగారం, రహదారుల అభివృద్ధి, సానిటేషన్, ఇరిగేషన్ ప్రాజెక్టుల నిర్మాణానికి రూ.వేల కోట్లు నిధులు ఇచ్చిందని గుర్తు చేశారు.

**రైతు రాజ్యం రైతుల అకౌంట్లో నగదు..**

మోదీ ప్రభుత్వం ఇచ్చిన మాటకు కట్టుబడి సమయానికి రైతుల ఖాతాల్లో నగదు సహాయం వేయడం జరిగిందని తెలిపారు. దేశవ్యాప్తంగా లక్షల కోట్ల రూపాయలను చెప్పిన సమయానికి ఖాతాల్లో జమచేసి రైతుల పెన్నిదిగా ప్రధాని మోదీ నిలిచారని అన్నారు. ఎన్నికల కోసమే ఒకదఫా రైతు భరోస ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం మిగతా రెండు దఫాల డబ్బులు ఎప్పుడు జమచేస్తారని ముఖ్యమంత్రి రేవంతును ప్రశ్నించారు.

**భవిశ్యత్ అంతా బిజెపిదే..**

రాబోయే ఎన్నికల్లో బిజెపి శ్రేణులు కలిసికట్టుగా పనిచేయాలని రామచంద్రారావు స్పష్టం చేశారు. ప్రస్థుతం రాష్ట్రంలో బిజెపి అనుకూల పవనాలు వీస్తున్నయని, పంచాయతి, స్థానిక ఎన్నికల్లో కార్యకర్తలను గెలిపించి విజయతీరాలకు చేర్చేలా కార్యచరణ చేపట్టలని కోరారు. భవిశ్యత్ తెలంగాణా అంతా బిజెపిదేనని, గ్రూపు తగాదాలను వీడాల్సిందేనని అల్టిమేటం ఇచ్చారు.

**నల్లా మనోహర్ రెడ్డికి స్వాగతం..**

బి ఆర్ ఎస్ యువనేత నల్లా మనోహరరెడ్డి ఆ పార్టీకి రాజీనామా చేసి రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రారావు ఆద్వర్యంలో బిజెపిలో చేరారు. కాషాయ కండువా కప్పీ నల్లాను ఆయన పార్టీలోకి ఆహ్వానించారు. నల్లా వెంట భారీగా కార్యకర్తలు తరలివచ్చారు. ఓదెల మండల మాజీ ఎంపిపి రేణుక తన అనుచరులతో పార్టీలో చేరారు. వీరితో పాటు బి ఆర్ ఎస్, కాంగ్రెస్ పార్టీలకు చెందిన పలువురు నాయకులు బిజెపిలో చేరారు.

**గుజ్జుల వర్సెస్ దుగ్యాల వర్గం.. ఆధిపత్య పోరు.**

రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రారావు సమక్షంలోనే మాజీ ఎమ్మెల్యే గుజ్జుల రామక్రిష్ణా రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుగ్యాల ప్రదీప్ కుమార్ వర్గీయులు పరస్పరం నినాదాలు చేశారు. పలుమార్లు హెచ్చరించినా కార్యకర్తలు శాంతించలేదు. కార్యకర్తల నినాదాల మద్యే కార్యక్రమం ముగించారు. ఈ సమావేశంలో ఎమ్మెల్సీలు మల్క కొమురయ్య, చిన్నమైల్ అంజిరెడ్డి, గుజ్జుల రామక్రిష్ణా రెడ్డి, కాశీపేట లింగయ్య, వెంకటేష్ నేత, గోమాస శ్రీనివాస్, గొట్టెముక్కుల సురేష్ రెడ్డి, కందుల సంద్యా రాణీ, సునిల్ రెడ్డి, ఎస్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# ఆదర్శ పాఠశాలలో సైబర్ నేరాల పై అవగాహన ఎస్పై చైతన్య కిరణ్

**అగ్నిధారన్యూ "(సంగారెడ్డి)"** సంగారెడ్డి జిల్లా రాయికోడు మండల్ ఆదర్శ పాఠశాలలో సైబర్ నేరాలపై ఎస్పై చైతన్య కిరణ్ విద్యార్థులకు అవగాహన కల్పించారు ఎస్పై చైతన్య కిరణ్ మాట్లాడుతూ వాట్సప్ ఫేస్బుక్ ఇన్స్టాగ్రామ్ సోషల్ మీడియా అకౌంట్స్ వ్యక్తిగత ఫోటోల సమాచారం జాగ్రత్తగా ఉంచుకోవాలి అనుమానిత ఓటీపీలను ఎవరికి చెప్పరాదు ఆన్లైన్ గేమ్స్ ఆన్లైన్ షాపింగ్ ఇన్స్టాల్మెంట్ లోన్స్ వంటి వాటిని జాగ్రత్తగా ఉపయోగించుకోవాలి తగినంత దూరంగా ఉండాలి పాఠశాల సిబ్బందికి తల్లిదండ్రులకు ఎస్పై చైతన్య కిరణ్ హెచ్చరిక చేశారు పిల్లలకు ( మైనర్ ) కి బైక్ డ్రైవింగ్ అనుమతి లేదు. ఇది చట్ట ప్రకారం నేరంగా పరిగణించ బడుతుంది ఇలాంటి వాటికి తల్లిదండ్రులు శిక్ష అర్హులు. పాఠశాలలో చదువుకునే పిల్లలకు సెల్ ఫోన్స్ అనుమతి ఇవ్వరాదు తల్లిదండ్రులు ఈ



విషయంలో జాగ్రత్త వహించాలి. పాఠశాలతో సంబంధంలేని ఇతర పిల్లలు పాఠశాల ఆవరణలోకి వచ్చి పాఠశాలలో చదువుతున్న అమ్మాయిలను వేధించడం వంటివి చేస్తే కఠిన చర్యలు తీసుకోవడం జరుగు తుంది కేసులు బుక్ చేయడం జరుగుతుంది ప్రస్తుత రోజుల్లో కఠినమైన చట్టాలలో ఫోక్సొ



చట్టం కింద కేసులు నమోదు చేయడం జరుగుతుంది అని ఎస్పై చైతన్య కిరణ్ తెలియజేశారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ ఉపాధ్యాయులు పోలీసు సిబ్బంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

## బయట పడుతున్న నమ్రత మోసాల చిట్టా

**హైదరాబాద్ :** సరోగసి పేరుతో సృష్టి ఫెర్టిలిటీ సెంటర్ చేసిన మోసాల చిట్టా ఒక్కొక్కటిగా వెలుగు చూస్తున్నాయి. తా?జాగా మరో ఐదుగురు బాధితులను సరోగసి పేరుతో మోసం చేసి గట్టిగానే వసూలు చేశారని తేలింది. తెలుగు రాష్ట్రాలలోనే కాదు, దేశవ్యాప్తంగా అనేక రాష్ట్రాలతో పాటు ఎన్ ఆర్ ఐలను సైతం నిండా ముంచేశారని తాజాగా బయటపడింది. ఇదిలా ఉంటే నమ్రతా బ్యాంక్ ఖాతాలతోపాటు, సృష్టి ఫెర్టిలిటీ సెంటర్ బ్యాంక్ లావాదేవీలను పరిశీలించిన అధికారులు భారీగా నగదు బదిలీలు జరిగినట్లుగా గుర్తిచారు. సికింద్రాబాద్ లో సృష్టిఫెర్టిలిటీ సెంటర్ మోసాలను రాజస్దాన్ దంపతులు బయటపెట్టిన నాటి నుండి వేగంగా పరిణామాలు మారుతున్నాయి. ఇప్పటికే నమ్రతను ఐదురోజుల కస్టడీకి తీసుకున్న గోపాలపురం పోలీసులు, నేటితో కస్టడి గడువు ముగియనుండంతో కస్డడీ పొడిగించాలంటూ కోర్టును ఆశ్రయించే అవకాశాలున్నాయి. మొదటి రోజు పోలీసులు కస్టడీ ముగిసిన తరువాత బయటకు వస్తూ ,తానే తప్పు చేయలేదని, రాజస్దాన్ దంపతులు బిడ్డను దత్తత అడిగితే ,ఏర్పాటు చేశామంటూ చెప్పింది కేసులో ప్రధాన నిందితురాలు డాక్టర్ నమ్రత. కానీ ఆ తరువాత వేగంగా జరగుతున్న పరిణామాలు నిందితురాలు నమ్రత కావాలనే కేసును తప్పుదోవ పట్టించాలని చూస్తున్నట్లు తెలుస్తోంది. ఐదురోజుల పాటు పోలీసు కస్టడిలో డాక్టర్ నమ్రత , పోలీసులకు ఏ మాత్రం సహకరించలేదని తెలుస్తోంది. చెప్పిందే చెప్పడం,తాను తప్పు చేయలేదని నమ్మించే? ప్రయత్నం చేసినట్లు తెలుస్తోంది. తాజాగా ఈ కేసులో ప్రమేయం ఉన్న మరో డాక్టర్ విజ్జులతను విదేశాలకు పారిపోతుండగా అమోఈ పోలీసులు శంషాబాద్ ఎయిర్ పోర్టులో అదుపులోకి తీసుకున్నారు. ఇప్పటికే విజ్జులతకు లుక్ అవుట్ నోటీసులిచ్చిన పోలీసులు ,పాస్ పోర్టు ఎంట్రీ ఆధారంగా గుర్తించి, విదేశాలకు పారిపోకుండా ఆపగలిగారు. డాక్టర్ నమ్రతతో కలసి సరోగసి, ఐవిఎఫ్ లను విజ్జులత నిర్వహించేవారని తేలింది. సరోగసి కోసం వచ్చే దంపతుల వద్ద లక్షల రూపాయలు వసూలు చేస్తున్న నమ్రత తనపై ఎవరికీ అనుమానం రాకుండా , సృష్టి ఫెర్టిలిటీ సెంటర్ అనుమతులు విజ్జులత పేరుతో తీసుకున్నట్లుగా విచారణలో తేలింది. తాజాగా నమ్రతతోపాటు సృష్టి ఫెర్టిలిటీ సెంటర్ బ్యాంక్ ఖాతాలను పరిశీలించిన అధికారులు, 2019 నుండి 2025 మధ్య భారీగా వీరి ఖాతాలో నగదు క్రెడిట్ అయినట్లుగా గుర్తించారు. దాంతో వీరి బ్యాంక్ ఖాతాలను కూడా ఫీజ్ చేసే అవకాశాలున్నాయి. ఇన్నాళ్లు రాజస్దాన్ దంపతులు మాత్రమే బయటకు రాగా, తాజాగా మరో ఐదుగురు బాధితులు తామూ సరోగసి పేరుతో నమ్రతా చేతిలో మోసపోయామంటూ పోలీసులను ఆశ్రయించారు. సరోగసి పేరుతో నల్గొండకు చెందిన దంపతుల వద్ద నుండి 11 లక్షలు వసూలు చేయగా, ఓ ఎన్ ఆర్ ఐ వద్ద నుండి 19లక్షలు తీసుకున్నారు. హైదరాబాద్ లో ఓ జంట వద్ద నుంచి 16.5లక్షలు వసూలు చేశారు. మరో జంట వద్ద 12.5 లక్షలు వసూలు చేశారు. పిల్లలు లేని దంపతులు సృష్టి ఫెర్టిలిటీ సెంటర్ కు వస్తే చాలు , సరోగసి వద్దు, ఐవిఎఫ్ ముద్దంటూ మాయమాటలు చెప్పి, నమ్మించి కోట్లాది రూపాయలు సంపాదిస్తున్నారు. ఓవైపు డాక్టర్ నమ్రతను విచారిస్తూనే, కేసుతో సంబంధం ఉన్న మరో ఐదుగురు నిందితులను కూడా వేరువేరుగా విచారిస్తున్నారు. ఇప్పటికే సృష్టి ఫెర్టిలిటీ సెంటర్ లలో వరుస తనిఖీలు నిర్వహించిన పోలీసులు ,పలు కీలక ఆధారాలను సేకరించినట్లు సమాచారం.

## జూనియర్లకు మంత్రిపదవిచ్చారు నాకివ్వలేదు

ఎమ్మెల్యే కోమటిరెడ్డి



**నల్లగొండ :** మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేసారు. నేను పదవుల కోసం పాకులాడే వ్యక్తిని కాదు. నాకు పదవులు కాదు, ప్రజలు ముఖ్యమని అన్నారు. ఎల్బీ నగర్ నుంచి పోటీచేస్తే మంత్రి పదవి వచ్చేది.. అయినా మునుగోడు ప్రజలే ముఖ్యమని ఇక్కడ పోటీచేశానని అన్నారు. వేల కోట్లు దోచుకునే వాడికి పదవులు కావాలి. అప్పుడు..మంత్రి పదవి ఇస్తా అంటేనే కాంగ్రెస్ లోకి బ్యాక్ అయ్యా. జూనియర్ లకు మంత్రి పదవి ఇచ్చి.. నన్ను దూరం పెట్టారు. ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలి అనేది వాళ్ళ విజ్ఞత. మునుగోడు అభివృద్ధి మాత్రం నా బాధ్యత. పదవుల కోసం దిగజారి కాళ్లు పట్టుకునే నైజం నాది కాదు. వేల కోట్లు దోచుకునే వాడికి పదవులు కావాలి, నాకెందుకు పదవులు. మంత్రి పదవి కావాలా..? మునుగోడు ప్రజలు కావాలా..? అంటే మునుగోడు ప్రజలే కావాలని చెబుతానని అన్నారు. ప్రజల కోసం మరోసారి పదవి త్యాగానికైనా రెడీ.. బీఆర్ఎస్ హయంలో రాజీనామా చేసి ప్రభుత్వాన్ని మునుగోడు ప్రజల కాళ్ళ దగ్గరికి తెచ్చా. ప్రజల కోసం మళ్ళీ రాజీనామాకైనా రెడీ అని అన్నారు. ..

## 1611 ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేసేందుకు రూ.52 కోట్లు నిధుల విడుదల చేయాలి

**సీఎం రేవంత్ రెడ్డికి మాజీ మంత్రి జీవన్ రెడ్డి విజ్ఞప్తి**

**సానుకూలంగా స్పందించిన సీఎం రేవంత్ రెడ్డి..**

**నిధులు విడుదల చేస్తామని హామీ**



**జగిత్యాల :** జగిత్యాల పట్టణంలోని ఇల్లు లేని నిరుపేదలకు 2008 లో ఇందిరమ్మ గృహ నిర్మాణ పథకం కింద ఇళ్ల నిర్మాణానికి కావలసిన నిధులు విడుదల చేస్తామని ముఖ్యమంత్రి హామీ ఇచ్చినట్లు మాజీ మంత్రి జీవన్ రెడ్డి తెలిపారు. ఇందిరమ్మ ఇల్లు నిర్మించేందుకు కావలసిన స్థలాన్ని సేకరించి 4,000 మందికి ఇల్లు మంజూరు చేయగా, అందులో రెండు వేల ఇళ్లను తొలగించి గత ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల నిర్మాణ కార్యక్రమంను చేపట్టిందని ఆయన తెలిపారు. అయితే వివిధ దశలో అర్ధాంతరంగా నిలిచిపోయిన ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేయడానికి కావలసిన నిధుల మంజూరుకు గతంలో సీఎం రేవంత్ రెడ్డికి విజ్ఞప్తి చేయగా, ముఖ్యమంత్రి జిల్లా కలెక్టర్ ను నివేదిక కోరారని వివరించారు. ఇళ్ల నిర్మాణానికి రూ.52 కోట్లు అవసరమవుతాయని నివేదిక సమర్పించగా, మాజీ మంత్రి జీవన్ రెడ్డి మరోసారి మంగళవారం సీఎం రేవంత్ రెడ్డి ని కలిసి 1611 ఇళ్ల నిర్మాణాల పూర్తి చేసేందుకు 52 కోట్లు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేసినట్లు తెలిపారు. ఇందుకు సీఎం రేవంత్ రెడ్డి సానుకూలంగా స్పందించి, వివిధ దశల్లో నిలిచిపోయిన ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేసేందుకు త్వరలోనే నిధులు విడుదల చేస్తామని హామీ ఇచ్చారని మాజీ మంత్రి జీవన్ రెడ్డి మంగళవారం నాడు ఇక్కడ విలేకరులకు తెలిపారు.







# టాలీవుడ్ డైరెక్టర్‌తో సినిమాకు జాక్వెలిన్ ఫెర్నాండేజ్ గ్రీన్ సిగ్నల్!

ఓ వైపు అందాలను ఆరబోస్తూనే.. మరోవైపు నటనకు ఆస్కారమున్న పాత్రలను చేస్తూ సిల్వర్ స్క్రీన్‌పై తనదైన ముద్ర వేసుకున్న బాలీవుడ్ భామల్లో ఒకరు జాక్వెలిన్ ఫెర్నాండేజ్ ఈ శ్రీలంకన్ బ్యూటీ కిక్, రేస్, రైడ్, వెల్‌కమ్, హౌస్‌ఫుల్, ఫతేహ్ సినిమాలతోపాటు చాలా ప్రాజెక్టుల్లో మెరిసింది. ఈ భామ ఫీ మేల్ సెంట్రిక్ సినిమాతో ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. జాక్వెలిన్ ఫెర్నాండేజ్ టాలీవుడ్ డైరెక్టర్‌తో సినిమా చేసేందుకు రెడీ అయిందన్న వార్త ఇప్పుడు నెట్టింట హాట్ టాపిక్‌గా మారింది. పేపర్ బాయ్, అరి సినిమాలతో డైరెక్టర్‌గా మంచి గుర్తింపు తెచ్చుకున్నాడు వీ జయ శంకర్. ఈ డైరెక్టర్ ఓ స్క్రిప్ట్‌ను జాక్వెలిన్ ఫెర్నాండేజ్‌కు వివరించగా.. కథనం, తన పాత్ర నచ్చడంతో జాక్వెలిన్ ఫెర్నాండేజ్ వెంటనే సినిమాకు ఓకే చెప్పిందని ఫిలింనగర్ సర్కిల్ ఇన్‌సైడ్ టాక్. యాక్షన్, సస్పెన్స్, థ్రిల్లింగ్ వీఎఫ్ఎక్స్ ఎలిమెంట్స్‌తో డిజైన్ చేసిన స్క్రిప్ట్ ప్రేక్షకులను సరికొత్త అనుభూతిని అందించడం పక్కానట. అంతేకాదు మేకర్స్ ఈ చిత్రాన్ని పాన్ ఇండియా స్థాయిలో నిర్మించేందుకు సన్నాహాలు చేస్తున్నారట. తాజా టాక్ ప్రకారం తెలుగు, తమిళం, కన్నడ, మలయాళం, హిందీ భాషల్లో భారీ స్థాయిలో రాబోతున్నట్టు సమాచారం. డైరెక్టర్ జయశంకర్ స్క్రిప్ట్‌కు ఫైనల్ టచ్ ఇచ్చే పనిలో బిజీగా ఉన్నాడని.. అన్నీ అనుకున్నట్టుగా కుదిరితే త్వరలోనే సెట్స్‌పైకి తీసుకెళ్లడం ఖాయమని ఇన్‌సైడ్ టాక్. యాక్షన్ థ్రిల్లర్‌గా రాబోతున్న ఈ చిత్రంలో జాక్వెలిన్ ఫెర్నాండేజ్ ఇదివరకెన్నడూ చూడని నయా అవతార్‌లో కనిపించబోతుందట.

# మృణాల్ ఠాకూర్‌తో 'ధనుష్' డేటింగ్?

పాపులర్ హీరోయిన్ మృణాల్ ఠాకూర్, ధనుష్ డేటింగ్‌లో ఉన్నారంటూ బాలీవుడ్ మీడియాలో కథనాలు వెలువడ్డాయి. కొద్దిరోజులుగా హిందీ బెల్ట్‌లో ఈ డేటింగ్ పుకార్లు హల్‌చల్ చేస్తున్నాయి. దీనంతటికి కారణం వీరిద్దరూ కొన్ని ఈవెంట్‌లలో సన్నిహితంగా కనిపించడమేనని చెప్పుకొస్తున్నారు. ఈ క్రమంలోనే తాజాగా వారిద్దరూ కలిసి ఒక వేడుకలో కనిపించారు. అందుకు సంబంధించిన వీడియో నెట్టింట వైరల్ అవుతుంది. ఆగష్టు 1న మృణాల్ పుట్టినరోజు వేడుకలో ధనుష్ పాల్గొన్నారు. పార్టీ వీడియోలో ధనుష్ ఆమె చేతిని పట్టుకుని ఆత్మీయంగా మాట్లాడుతున్న దృశ్యం ఒకటి వైరల్ అయింది. ఆపై మృణాల్ ఠాకూర్ నటించిన కొత్త సినిమా 'సన్ ఆఫ్ సర్దార్ 2' స్పెషల్ స్క్రీనింగ్‌కు ధనుష్ ప్రత్యేకంగా ముంబైకి వెళ్లారు. స్క్రీనింగ్ సమయంలో ధనుష్ చెవిలో మృణాల్ ఏదో గుసగుసలాడటం కనిపించింది. జులై 3న ధనుష్, ఆనంద్ ఎల్. రాయ్ బాలీవుడ్ సినిమా 'తేరే ఇష్క్ మే' షూటింగ్‌ను ముగించాడు. ఈ సందర్భంగా జరిగిన పార్టీకి మృణాల్ హాజరయ్యారు. అక్కడ కూడా వీరిద్దరూ కలిసి కనిపించారు. వారిద్దరితో పాటు తమన్నా భాటియా, కనికా ధిల్లాన్, భూమి పెడ్నేకర్ కూడా కనిపించారు. ఇలా పలు సందర్భాల్లో వారిద్దరూ కెమెరాలకు కనిపిస్తూ ఉండటంతో డేటింగ్ రూమర్స్ వైరల్ అవుతున్నాయి. ప్రస్తుతం ధనుష్ గానీ, మృణాల్ గానీ ఈ పుకార్లపై అధికారికంగా స్పందించలేదు. నెటిజన్లు మాత్రం వీడియోలు షేర్ చేస్తూ వైరల్ చేస్తున్నారు. వారు ఒకరితో ఒకరు డేటింగ్ చేస్తున్నారని కనీసం వారికి అయినా తెలుసా..? అంటూ రూమర్స్ వ్యాప్తి చేసే వారికి పంచ్ డైలాగ్‌తో ఇచ్చాడు.



# బ్లాక్ కలర్ డ్రస్‌లో మైండ్ బ్లాక్ చేస్తున్న దెయ్యం పిల్ల..

బాంధవి శ్రీధర్ .. ఈ ముద్దుగుమ్మ గురించి ప్రత్యేకంగా పరిచయం చేయాల్సిన అవసరం లేదు. ఈ చిన్నది 2022లో విడుదలైన "మసూద" అనే తెలుగు సినిమాలో నటించి ప్రేక్షకుల దృష్టిని ఆకర్షించింది. ఈ చిత్రంలో ఆమె దెయ్యం పట్టిన అమ్మాయి పాత్రలో నటించి, తన నటనా ప్రతిభతో అందరినీ ఆకట్టుకుంది. ఈ సినిమా బాంధవి శ్రీధర్ మంచి గుర్తింపును తెచ్చిపెట్టింది. దాంతో ఆఫర్స్ కూడా క్యూ కట్టాయి. బాంధవి శ్రీధర్ హీరోయిన్‌గా అడుగుపెట్టడానికి ముందు చైల్డ్ ఆర్టిస్ట్‌గా కూడా పనిచేసింది. ఆమె "మిస్టర్ పర్‌ఫెక్ట్", "రభస", "మొగుడు", "రామయ్య వస్తావయ్యా", "మజ్ను" వంటి తెలుగు సినిమాల్లో చిన్న పాత్రల్లో కనిపించింది. అయితే, "మసూద" సినిమాతోనే ఆమెకు హీరోయిన్‌గా పెద్ద బ్రేక్ లభించింది. అంతేకాకుండా, బాంధవి శ్రీధర్ అందాల పోటీల్లో కూడా విజయం సాధించింది. ఆమె 2019లో "మిస్ ఇండియా రన్నరప్"గా నిలిచింది, అలాగే "మిస్ ఇండియా ఫ్యాషన్ ఐకాన్ 2019" మరియు "మిస్ ఇండియా మిస్ ఆంధ్రప్రదేశ్ 2019" టైటిల్స్‌ను గెలుచుకుంది. ప్రస్తుతం బాంధవి శ్రీధర్ తెలుగు చిత్ర పరిశ్రమలో మరిన్ని మంచి అవకాశాల కోసం చూస్తోంది. అలాగే సోషల్ మీడియాలో ఈ చిన్నది షేర్ చేసే ఫోటోలు అభిమానులను కవ్విస్తున్నాయి. తన గ్లామరస్ లుక్స్ తో నెటిజన్స్ ను కట్టిపడేస్తుంది బాంధవి. కుర్రాకారు క్రేజీ కామెంట్స్ చేస్తున్నారు. తాజాగా ఈ చిన్నది కొన్ని అందమైన ఫోటోలు షేర్ చేస్తుంది. బోల్డ్ అండ్ బ్యూటీ ఫుల్ ఫోటోలను వదిలింది. ఈ ఫోటోలకు కుర్రకారు క్రేజీ కామెంట్స్ చేస్తున్నారు. త్వరలోనే ఈ బ్యూటీ ఆకట్టుకునే సినిమాతో వస్తుందని ఆమె అభిమానులు ఎదురుచూస్తున్నారు. ఈ అమ్మడి లేటెస్ట్ ఫోటోలు మాత్రం పిచ్చెక్కిస్తున్నాయి.

# 'ఓలే ఓలే' పాట వచ్చేసింది.. మాస్ స్టెప్పులతో ఆకట్టుకున్న రవితేజ, శ్రీలీల

మాస్ మహారాజా రవితేజ హీరోగా నటిస్తున్న తాజా చిత్రం 'మాస్ జాతర'. భాను భోగవరపు దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రంలో శ్రీలీల హీరోయిన్. కర స్టూడియోస్ సమర్పణలో సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ పతాకాలపై సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య నిర్మిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన గ్లింప్స్ ప్రేక్షకులను మెప్పించి.. సినిమాపై భారీ అంచనాలు ఏర్పడేలా చేసింది. మొదటి గీతంగా విడుదలైన 'తు మేరా లవర్' అందరినీ ఉర్రూతలూగించింది. ఇప్పుడు రెండవ గీతంగా 'ఓలే ఓలే'ను విడుదల చేసింది చిత్ర బృందం. అందరూ కాలు కదిపేలా ఎంతో ఉత్సాహభరితంగా ఈ గీతముంది. ధమాకా జోడి రవితేజ-శ్రీలీల తెరపై కనిపిస్తే ఆ సందడే వేరు. 'ఓలే ఓలే' పాటతో ఈ జోడి మరోసారి ఆకట్టుకుంది. ఇద్దరూ పోటాపోటీగా నర్తించి పాటను మరో స్థాయికి తీసుకెళ్ళా రు. రవితేజ తన వింటేజ్ స్టెప్పులతో అలరించారు. శ్రీలీల తన అసాధారణ నృత్య ప్రతిభతో మరోసారి కట్టిపడేశారు. ఇద్దరూ కలిసి ఇంతకు ముందు ఎన్నడూ లేని విధంగా తెరపై మెరుపులు మెరిపిస్తున్నారు.



# 'కూలీ' విడుదలైన వెంటనే ఖైదీ 2 పట్టాలెక్కుతుంది : లోకేష్ కనగరాజ్



తమిళ స్టార్ దర్శకుడు లోకేష్ కనగరాజ్ దర్శకత్వంలో రాబోతున్న తాజా చిత్రం కూలీ. అగ్ర కథానాయకుడు రజనీకాంత్ ప్రధాన పాత్రలో తెరకెక్కుతున్న ఈ సినిమాలో నాగార్జున, ఆమిర్ ఖాన్, శృతి హాసన్, సత్యరాజ్, ఉపేంద్ర తదితరులు కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఈ సినిమా ఆగష్టు 14న ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ఈ సందర్భంగా వరుస ప్రమోషన్స్ చేస్తున్నాడు లోకేష్. అయితే ఈ ప్రమోషన్స్‌లో భాగంగా తన అప్‌కమింగ్ ప్రాజెక్ట్ 'ఖైదీ 2' సినిమాపై స్పందించాడు. కూలీ సినిమా విడుదలైన వెంటనే ఖైదీ 2 సినిమా పట్టాలెక్కుతుందని లోకేష్ కనగరాజ్ తెలిపారు. ఇది లోకేష్ సినిమాటిక్ యూనివర్స్ లోని ఒక భాగమని, మొదటి సినిమా 'ఖైదీ'కి ఇది సీక్వెల్ అని ఆయన అన్నారు. ఇప్పటికే దీనికి సంబంధించి 35 పేజీల వరకు తాను స్టోరీ రాసుకున్నానని.. స్టోరీ కూడా మంచిగా వచ్చిందని తెలిపాడు. కార్తీ కథానాయకుడిగా నటించిన ఖైదీ చిత్రం మంచి విజయాన్ని సాధించింది. దీనికి కొనసాగింపుగా 'ఖైదీ 2'ను తెరకెక్కించబోతున్నాడు లోకేష్.

Printed Published Edited and Owned by Chegonda Ravikumar Yadav.Printed at Sri Laxmi Printing Press H.NO.4_6_157 Peddapalli Pin co.505172 State Telangana
TITLE CODE:TELTEL02040 EDITOR: Chegonda Ravikumar Yadav Contact Number.8008817828. Email.agnidharanews@gmail.com http://www.agnidharanews.com